ఇండియాలో కూటమిలో భగ్గుమన్న విభేదాలు

2లో

APTEL 2009/31957

నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 27-12-2024 | సంపుటి : 15 | సంచిక : 167 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేష్

చలితో ఉత్తరాది గజగజ

2లో

సినిమా వాళ్లను బెదిరించే ప్రయత్నం

- సీఎం తీరుపై మండిపడ్డ హరీష్ రావు
- కిమ్స్‌లో శ్రీతేజ్‌కు పరామర్శ

Pediatric Intensive Care Unit (PICU)

హైదరాబాద్ - నీలగిరివార్త : సినిమా వాళ్లను భయపెట్టి సీఎం మంచి చేసుకోకూడదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సంధ్య థియేటర్ ఘటనను ప్రభుత్వం రాజకీయం చేస్తోందని అన్నారు. గురుకులాల్లో మృతి చెందిన వారి కుటుంబాలను సీఎం పరామర్శించిన సందర్భాలు లేవు. రాష్ట్రంలో ఓ సర్పంచి ఆత్మహత్య చేసుకుంటే.. అందుకు కారణమైన సీఎం తమ్ముడిని ఎందుకు అరెస్టు చేయలేదు? చట్టం అందరికీ సమానమన్న సీఎం.. వాళ్ల తమ్ముడిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన

మిగతా 2వ పేజీలో...

ఏడో గ్యారెంటీగా ఎమర్జెన్సీ!

- ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టు అక్రమం
- ప్రజల్లో వెల్లువెత్తుతున్న వ్యతిరేకత
- తట్టుకోలేకే నిర్బంధ పాలన
- ప్రభుత్వం తీరుపై కేటీఆర్ ధ్వజం

కథ క్లైమాక్స్!

బెనిఫిట్ షో, టికెట్ల పెంపు ఉండదు

- సినీ ప్రముఖులకే సినిమా చూపెట్టిన సీఎం
- ముఖ్యమంత్రితో ముగిసిన సినీ ప్రముఖుల భేటీ!
- దిల్ రాజు నేతృత్వంతో చర్చలకు దర్శక నిర్మాతలు, నటులు
- బెనిఫిట్ షోల ప్రదర్శన, టికెట్ల ధరల పెంపే ప్రధానాంశాలు
- రాష్ట్రానికి వచ్చేపెట్టుబడుల విషయంలోనూ ఇండస్ట్రీ నుంచి సహకారం
- ఐటి పరిశ్రమ లాగా సినీ పరిశ్రమ కూడా మరింత విస్తరించాలి
- డ్రగ్స్ నిర్మూలన ప్రచారంలో నటులు పాల్గొంటారు : ఎఫ్డీసీ ఛైర్మన్ దిల్ రాజు
- అందరు సీఎంలు ఇండస్ట్రీని బాగానే చూసుకున్నారు : రాఘవేందర్ రావు
- హైదరాబాద్ వరల్డ్ సినిమా కేపిటల్ కావాలి: నాగార్జున.
- సంధ్య థియేటర్ ఘటన మమ్మల్ని బాధించింది : మురళీమోహన్
- మర్రి చెన్నారెడ్డి, అక్కినేనివల్లే పరిశ్రమ హైదరాబాద్‌కు : త్రివిక్రమ్
- ప్రభుత్వంపై తమకు నమ్మకం ఉంది : దగ్గుబాటి సురేష్‌బాబు.



బ్యూరోచీఫ్ - నీలగిరివార్త : తెలంగాణ సీఎంరేవంత్ రెడ్డితో సినీ పెద్దల భేటీ ముగిసింది. సంధ్య థియేటర్ ఘటనతో సినీ ఇండస్ట్రీ ప్రముఖులు సీఎంతో సమావేశం అయ్యారు. రెండు గంటలపాటు సాగిన సమావేశంలో బెనిఫిట్ షో, టికెట్ల పెంపుపై మాట్లాడారు. దీనిపై స్పందించిన సీఎం బెనిఫిట్ షో, టికెట్ల పెంపు ఉండదని తేల్చిచెప్పారు. సినీ ఇండస్ట్రీ నుంచి దిల్ రాజు నేతృత్వంలో 36 మంది సభ్యుల హాజరు కాగా రాఘవేంద్ర రావు, మురళీ మోహన్, త్రివిక్రమ్ శ్యాంప్రసాద్‌రెడ్డి, దగ్గుబాటి సురేష్‌బాబు,నాగార్జున సమావేశం లో మాట్లాడారు. బెనిఫిట్ షో, టికెట్ పెంపుపై సీఎంతో చర్చించినా ఫలితం లేకుండా పోయింది.

బెనిఫిట్ షో, టికెట్ల పెంపు ఉండదు : సీఎం రేవంత్ రెడ్డి,

ఇక టికెట్ల ధరల పెంపు , బెన్ ఫిట్ షోలు చరిత్ర అని తేల్చి చెప్పారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఏ సినిమాకు కూడా బెనిఫిట్ షోలు ఉండవని అసెంబ్లీలో చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఈ నిర్ణయానికే కట్టుబడి ఉన్నానని మీరుకూడాదానికి ఫిక్స్ ఐపోవాలని ఇక నుంచి ఏ సినిమాకు కూడా బెనిఫిట్ షోలు ఉండవని ఖరాఖండిగా తేల్చిచెప్పారు. వివిధ చిత్ర పరిశ్రమ సమస్యలపై చర్చించేందుకు టాలీవుడ్ ప్రతినిధులు నేడు ముఖ్యమంత్రి రేవంత్ తో నేడు భేటి అయ్యారు. ఈ సమావేశంలో సినీ పరిశ్రమ నుంచి దిల్ రాజు,అల్లు అరవింద్, మురళీమోహన్, నాగార్జున, త్రివిక్రమ్ హరీష్ శంకర్, కొరటాలశివ, వశిష్ఠ, సాయిరాజేష్, సి.కల్యాణ్, వెంకటేశ్, నితిన్, కిరణ్ అబ్బవరం, సిద్ధూ జొన్నలగడ్డ, వంశీ పైడిపల్లి, అనిల్ రావిపూడి, బోయపాటి శీను, వీరశంకర్ , హరీశ్ శంకర్ , ప్రశాంత్ వర్మ, సాయి రాజేశ్,

మిగతా 2వ పేజీలో...



ఆర్థిక సంస్కర్త హస్తమయం

- మాజీ ప్రధాని మన్మోహన్ కన్నుమూత
- ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి
- ఆర్థికమంత్రిగా, ప్రధానిగా కీలక భూమిక
- పలువురు ప్రముఖుల సంతాపం

న్యూఢిల్లీ- నీలగిరివార్త : భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) కన్నుమూశారు. గురువారం సాయంత్రం ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గురువారం రాత్రి 9:15 నిమిషాలకు మన్మోహన్ చనిపోయినట్లు ప్రకటించారు. అంతకముందు మన్మోహన్ అస్వస్థతకు గురి కాగానే రాత్రి 8 గంటలకు ఎయిమ్స్‌కు తరలించి అత్యవసర విభాగంలో చికిత్స అందించారు. చికిత్స పొందుతూ ప్రాణాలు వదిలారు. దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్ సింగ్..

మిగతా 2వ పేజీలో...

భయం కాదు బలం!

- రేవంత్ రెడ్డి ప్రభుత్వ బెదిరింపు వ్యూహాలు
- న్యాయవ్యవస్థ ముందు మరోసారి విఫలమైన రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రవణ్
- నిర్ణయాత్మక తీర్పు వెలువరించిన న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు
- అవినీతి, నియంతృత్వ ఆలోచనల పాలనలో రేవంత్
- రాష్ట్రానికి భయంకరమైన పోలీస్ రాజ్యంగా పేరు పడింది

2లో

రేవంత్‌కు సోఫా పంపాల్సిందే

ఎక్స్ వేదికగా అంబటి సెటైర్లు

2లో

కాశ్మీర్ లేకుండా భారత చిత్రపటం

- బెళగావి సదస్సులో కాంగ్రెస్ ఫ్లెక్సీ
- మండిపడ్డ బిజెపి నేతలు



బెంగళూరు- నీలగిరివార్త : కాంగ్రెస్ మరో వివాదంలో ఇరుక్కుంది. ఇప్పటికే పార్లమెంట్ సమావేశాల్లో జార్జ్ సోరోస్‌తో సంబంధాలు, రాహుల్ గాంధీ ఎంపీలను తోసివేయడం వంటి అంశాలపై బీజేపీ ఆ పార్టీని కార్నర్ చేసింది. తాజాగా కాంగ్రెస్ 'భారతదేశ మ్యాపు'ని వక్రీకరించడం వివాదాస్పదంగా మారింది. జమ్మూ కాశ్మీర్ లేకుండా భారతదేశ మ్యాపుని పోస్టర్లుగా వేయడంపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. కర్ణాటక బెళగావిలో కాంగ్రెస్ అత్యున్నత సమావేశం సీడబ్ల్యూసీ మీటింగ్ జరుగుతోంది. మహాత్మా గాంధీ ఏఐసీసీ సమావేశానికి అధ్యక్షత వహించి శతాబ్ది గడవడంతో కాంగ్రెస్ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. దీనికోసం కాంగ్రెస్ పోస్టర్లను, బ్యానర్లను ప్రదర్శించింది. వీటిలో జమ్మూ కాశ్మీర్ పూర్తిగా లేని భారతదేశ మ్యాపుని ఉంచారు. ఇప్పుడు ఇది వివాదంగా మారింది. బీజేపీ కర్ణాటక రాష్ట్ర విభాగం ఎక్స్ వేదికగా విమర్శలు చేసింది. 'కాశ్మీర్‌ను పాకిస్తాన్‌లో

మిగతా 2వ పేజీలో...

20 కి.మీ. బాధయాత్ర!

- చెప్పుల్లేకుండా నడిచిన గురుకుల విద్యార్థులు
- కలెక్టర్‌కు తమ గోడు వెళ్లబోసుకున్న ఉదంతం
- గురుకులాల్లో సమస్యలతో విద్యార్థుల జీవితాలు అల్లకల్లోలం
- తమను వేధిస్తున్న ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలంటూ నిరసన

2లో

చిల్డ్రన్స్ డేను మార్చాల్సిందే

- వీర బాల దివస్‌ను చిల్డ్రన్స్‌డేగా గుర్తించాలి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్- నీలగిరివార్త : చిల్డ్రన్స్ డేను మార్చాల్సిందేనని, వీర బాల దివస్‌ను చిల్డ్రన్స్‌డేగా గుర్తించాలని, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వీర్ బాల్ దివస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి భారతీయ సాహసయోధులైన సాహిబ్‌జాదా జొరావర్ సింగ్, సాహిబ్‌జాదా ఫతే సింగ్‌లకు ఘన నివాళులర్పించి, వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్ రావు, పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 1500 ఏండ్ల క్రితం భారతీయత కోసం, ధర్మం కోసం పదవ సిక్కు గురువు శ్రీ గురు గోవింద్ సింగ్ కుమారులైన.. బాబా జోరావర్ సింగ్, బాబా ఫతే సింగ్ బలిదానమయ్యారని తెలిపారు. డిసెంబర్ 26ను వీర్ బాల్ దివస్‌గా గుర్తించడం వారి త్యాగానికి, ధైర్యానికి ఘన నివాళి అని అన్నారు. భారతీయ జనతా పార్టీ తరపున, తెలంగాణ ప్రజల తరపున ఆ వీరపుత్రులకు ఘన నివాళులర్పిస్తున్నామని కిషన్ రెడ్డి తెలిపారు. వారిద్దరు సిక్కుల పథానికి, ధర్మానికి అంకితమై తమ ప్రాణాలను అర్పించి చిన్న వయసులోనే అమరులైన వీరులు అని కొనియాడారు. మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 14న బాలల దినోత్సవం జరుపుకుంటాం.. అదేవిధంగా డిసెంబరు 26న వీర్ బాల్

మిగతా 2వ పేజీలో...

ప్రమాదంలో గాంధీ వారసత్వం

- పరోక్షంగా బిజెపి, ఆర్ఎస్‌లపై సోనియా ధ్వజం
- రాజ్యాంగ సంస్థలను గుప్పిట్లో పెట్టుకున్నారన్న ఖర్గే
- బెళగావిలో సిడబ్ల్యుసి సమావేశాలు ప్రారంభం

బెంగళూరు- నీలగిరివార్త : మహాత్మాగాంధీ వారసత్వం ముప్పులో ఉందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ ఈ రోజు అన్నారు. ఢిల్లీలో అధికారంలో ఉన్న వారు, వారికి మద్దతు ఇచ్చే సంస్థల నుంచి మహాత్మా గాంధీ వారసత్వం ముప్పును ఎదుర్కొంటోందని అన్నారు. పరోక్షంగా బీజేపీ, దాని మాతృసంస్థ ఆర్ఎస్ఎస్‌పై సోనియా గాంధీ దాడి చేశారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రదేశాల్లో గాంధీ సిద్ధాంతాలు, సంస్థలు దాడులకు గురవుతున్నాయని అన్నారు. ఈ శక్తుల్ని ఎదుర్కోవడానికి మన సంకల్పాన్ని పునరుద్ధరించడం తమ పార్టీ పవిత్ర కర్తవ్యమని ఆమె చెప్పారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశాలు కర్ణాటక బెలగావిలో జరుగుతోంది. శతాబ్దం క్రితం ఇదే వేదికగా మహాత్మాగాంధీ కాంగ్రెస్‌కి అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి అనారోగ్య కారణాల వల్ల సోనియా గాంధీ హాజరుకాలేదు. ఈ సందర్భంగా లిఖితపూర్వక ప్రకటనలో రాజ్యాంగ విలువలు, గాంధీ ఆశయాలను పరిరక్షించడం పార్టీ కర్తవ్యమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ బెలగావిలో

మిగతా 2వ పేజీలో...

జనగణనతో పాటే కులగణన చేపట్టాలి

- బెళగావి సదస్సులో రేవంత్‌రెడ్డి ప్రతిపాదన
- సీడబ్ల్యూసీ ఏకగ్రీవంగా ఆమోదం

2లో

భయం కాదు బలం!

- రేవంత్ రెడ్డి ప్రభుత్వ బెదిరింపు వ్యూహాలు
- న్యాయవ్యవస్థ ముందు మరోసారి విఫలమైన రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రవణ్
- నిర్ణయాత్మక తీర్పువెలువరించిన న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు
- అవినీతి, నియంతృత్వ ఆలోచనల పాలనలో రేవంత్
- రాష్ట్రానికి భయంకరమైన పోలీస్ రాజ్యంగా పేరు పడింది

బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :
ముఖ్యమంత్రి రేవంత్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అక్రమ, అణిచివేత చర్యలను తీవ్రంగా ఖండించారుబీఆర్ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రవణ్. గౌరవ న్యాయస్థానాలు బెయిల్ మంజూరు చేసిన తెలంగాణ ఉద్యమకారుడు, ఉస్మానియా యూనివర్సిటీ దళిత విద్యార్థి నాయకుడు, ఎస్సీ ఎస్టీ కమీషన్ మాజీచైర్మన్ ఎర్రోళ్లశ్రీనివాస్ విడుదల పై డాక్టర్ శ్రవణ్ మాట్లాడుతూ ఎలాంటి బెదిరింపులు, పోలీసుల అణచివేత ముందు నిలబడదని అన్నారు. న్యాయం, ప్రజాస్వామ్యం సూత్రాలు. సామాన్యుడి నుండి సెలబ్రిటీల వరకు అసమ్మతితో ప్రజాస్వామ్య హక్కులను నిశ్శబ్దం చేసే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ అణచివేత వ్యూహాలకు లోనవుతున్నారు. బంజారాహిల్స్ పోలీసులు తమ రాజ్యాంగ కర్తవ్యానికి అనుగుణంగా వ్యవహరించి, ఎమ్మెల్యే ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించి ఉంటే ఈ ఉద్ధృతిని నివారించి ఉండేవారు. తమ బాధ్యతను నెరవేర్చే బదులు ఫిర్యాదును నమోదు చేయడానికి పోలీసులు నిర్మొహమాటంగా నిరాకరించారు ఆశ్చర్యకరంగా, డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో సహా ఫిర్యాదుదారులపై అక్రమ కేసు నమోదు చేశారు. అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్షాల గొంతుకలను లక్ష్యంగా చేసుకుని అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నపోలీసులుఅధికారప్రభుత్వం చేతిలో కీలుబొమ్మల్లా వ్యవహరిస్తున్నారనడానికి ఈ ఘటనే నిదర్శనం. ఇటువంటి కఠోరమైన అధికార దుర్వినియోగం చట్టం యొక్క పాలనను బలహీనపరుస్తుంది మరియు వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నదని తెలంగాణలో చట్టాన్ని అమలు చేయడంలో నిష్పాక్షికత గురించి తీవ్రమైన ఆందోళనలను పెంచుతున్నదని, ఎర్రోళ్ల శ్రీనివాస్ అక్రమ నిర్బంధం ప్రభుత్వం యొక్క లోతైన అభద్రతకు మరియు సత్యం యొక్క గొంతులను అణిచివేసేందుకు నిరాశకు మరొక ఉదాహరణ అని దాసోజు అన్నారు. ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు బెయిల్ మంజూరు చేస్తూ న్యాయవ్యవస్థను నిలబెట్టి నిర్ణయాత్మక తీర్పు వెలువరించినందుకు డాక్టర్ శ్రవణ్ న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు తెలిపారు.రాజ్యాంగ విరుద్ధమైన కేసు నమోదు చేసిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి ఈ చట్టపరమైన విజయం నైతిక దెబ్బ అని ఆయన ఉద్ఘాటించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో, తెలంగాణ ఒక భయంకరమైన పోలీస్ రాజ్యంగా పేరు పడిందని ఇక్కడ రాజ్యాంగ హక్కులను కాలరాయడం, భిన్నాభిప్రాయాలను నేరంగా పరిగణించడం జరిగింది. ప్రజల సమస్యలను పరిష్కరించే బదులు ఈ ప్రభుత్వం దృష్టి సారించిందని, న్యాయం మరియు సమానత్వం కోసం తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రభుత్వ అవినీతి, నియంతృత్వ మనస్తత్వం ద్రోహం చేసిందనిడాక్టర్ శ్రవణ్ ఎత్తిచూపారు. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కిన, ప్రజలకు ద్రోహం చేసిన, తెలంగాణ అమరవీరుల త్యాగాలకు మచ్చ తెచ్చిన పాలనగా రేవంత్ రెడ్డి పాలన చరిత్రలో నిలిచిపోతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఎంతటి అణచివేత అయినా తెలంగాణ ప్రజల అలుపెరగని స్ఫూర్తిని చల్లార్చలేదని డాక్టర్ శ్రవణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. అతను ఇలా ముగించాడు, “న్యాయం మరియు ప్రజాస్వామ్యం కోసం పోరాటం కొనసాగుతోంది. తెలంగాణ ప్రజలు తమ హక్కులను గౌరవించే వరకు మరియు ప్రజాస్వామ్యాన్ని దాని నిజమైన అర్థంలో పునరుద్ధరించే వరకు విశ్రమించరు.

జనగణనతో పాటే కులగణన చేపట్టాలి

- బెళగావి సదస్సుల్లో రేవంత్‌రెడ్డి ప్రతిపాదన
- సీడబ్ల్యూసీ ఏకగ్రీవంగా ఆమోదం

బెంగళూరు - నీలగిరివార్త :
జనగణనలో కులగణన చేయాలని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రతిపాదనకు సీడబ్ల్యూసీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.తెలంగాణలో కులగణను చేపట్టామని, దేశ వ్యాపంగా దీనిని చేపట్టాల్సి ఉందన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణలో అమలు చేసత్తున్నామని, అయితే దేశంలో చేపట్టే జనగణనతో పాటు దీనిని చేటపట్టాల్సి ఉందన్నారు. కర్ణాటకలోని బెలగావిలో జరిగిన సీడ బ్ల్యూసీ సమావేశానికి తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడారు. ‘దేశంలో త్వరలో పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశాలు ఉన్నాయి. జనాభా ప్రాతిపదికన జరిగితే దక్షిణాది రాష్ట్రాల్లో సీట్ల పెంపు తక్కువగా ఉండి నష్టపోయే పరిస్థితి ఉంటుంది. దీనిపై ఏఐసీసీ వ్యూహాత్మకంగా ఆలోచించాలి. నియోజకవర్గాల సంఖ్య పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరగకుండా అత్యంత జాగ్రత్తగా ముందడుగు వేయాలి. చట్ట సభల్లో మహిళా బిల్లును కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే ప్రవేశ పెట్టి ఒక కొలిక్కి తెచ్చాం. ఈ నేపథ్యంలో ఆ బిల్లుపై మనం ఎక్కువగా ప్రచారం చేయాల్సి ఉందన్నారు. భాజపా.. మహిళా బిల్లుతో వారికి అనుకూలంగా రిజర్వేషన్లు చేసుకునే అవకాశాలు ఉంటాయి. ఆ విషయంలో కాంగ్రెస్ అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి. తెలంగాణలో కులగణన దేశంలోనే మార్గదర్శిగా నిలిచింది. కేంద్ర ప్రభుత్వం వచ్చే ఏడాది చేయబోతున్న జనగణనలో దేశ వ్యాప్తంగా కులగణన కూడా చేపట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేసి పోరాటం చేయాలి. ఈ విషయంలో సీడబ్ల్యూసీ ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

ఏడో గ్యారెంటీగా ఎమర్జెన్సీ!

ప్రభుత్వం తీరుపై కేటీఆర్ ధ్వజం

బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :
బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పనిచేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో దళిత, బహుజన వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం బీఆర్ఎస్ తరఫున ప్రశ్నిస్తున్నందుకే ఎర్రోళ్లపై కక్షగట్టి అక్రమ కేసులతో వేధించాలని చూస్తున్నారు. కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా తెల్లవారుజామున ఎర్రోళ్ల ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను భయభ్రాంతులకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇందిరమ్మరాజ్యంలో ఆరు గ్యారెంటీలను అటకెక్కించి, ఏడో గ్యారెంటీగా ఎమర్జెన్సీని ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారు. ప్రజల్లో వెల్లువెత్తుతున్న వ్యతిరేకతను తట్టుకోలేక నిర్బంధం, అణచివేతతో బీఆర్ఎస్ గొంతునొక్కే విఫల యత్నం చేస్తున్నారు. రోజురోజుకూ పెరిగిపోతున్న నేరాల నియంత్రణలో పూర్తిగా చేతిలెత్తేసి, ప్రధాన ప్రతిపక్షాన్ని ఎలా నియంత్రించాలనే దానిపైనే సర్వశక్తులుఒడ్డుతున్నారు. తప్పుడు కేసులతో రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టాలని చూసే విష సంస్కృతి కి చరమగీతం పాడాలి. బీఆర్ఎస్ పార్టీకి కేసులు కొత్తకాదు, అరెస్టులు అంతకన్నా కాదు ఆత్మగౌరవ పోరాటాలతో సాధించుకున్న తెలంగాణలో ఇలాంటి బెదిరింపు చర్యలకు భయపడే వారెవరూ లేరంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

ఉత్తరాది గజగజ

- దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- రోడ్లపై మంచు దుప్పటి.. రాకపోకలకు తీవ్ర అంతరాయం

న్యూఢిల్లీ - నీలగిరివార్త : జమ్ము కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ , ఉత్తరాఖండ్ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌ను మంచు దుప్పటి కప్పేసింది. ఎడతెరిపి లేకుండా మంచు వర్షం కురుస్తూనే ఉంది. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్లపై అడుగుల మేర మంచు పేరుకుపోయింది. అప్రమత్తమైన అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా రహదారులను తాత్కాలికంగా మూసివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో మూడు జాతీయ రహదారులు సహా మొత్తం 226 రోడ్లను మూసివేశారు. ఇందులో సిమ్లాలో 123 రోడ్లు, లాహౌల్, స్పితిలో 36, కులులో 25 రోడ్లు ఉన్నాయి. 173 ట్రాన్స్‌ఫార్మర్‌లకు అంతరాయం ఏర్పడింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో తీవ్రమైన చలి పరిస్థితుల కారణంగా భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా దట్టమైన పొగమంచు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది.

ఇండియాలో కూటమిలో విభేదాలు

ఆప్‌ను తొలగించేందుకు ప్రయత్నాలు..?

న్యూఢిల్లీ- నీలగిరివార్త : ప్రతిపక్ష ఇండియా కూటమిలో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ముఖ్యంగా కూటమి భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆప్ మధ్య వైరం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆమ్ ఆద్మీ పార్టీపై కాంగ్రెస్ ఆరోపణలతో ఈ వైరం మరింత ముదురుతోంది. తాజాగా ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆమ్ ఆద్మీ పార్టీ ఇస్తున్న ఎన్నికల హామీలపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు అమలు చేస్తామని కేజ్రీవాల్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ హస్తం పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు ఆప్ ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది.

20 కి.మీ. బాధయాత్ర!

- చెప్పుల్లేకుండా నడిచిన గురుకుల విద్యార్థులు
- కలెక్టర్‌కు తమ గోడు వెళ్లబోసుకున్న ఉదంతం
- గురుకులాల్లో సమస్యలతో విద్యార్థుల జీవితాలు అల్లకల్లోలం
- తమను వేధిస్తున్న ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలంటూ నిరసన

బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :
గురుకులాల్లో సమస్యలు విద్యార్థులను అల్లకల్లోలం చేస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు ఆహార కల్తీతో ఆస్పత్రి పాలైన విద్యార్థులు ఇప్పుడు ఉపాధ్యాయులు వేధింపులకు పాల్పడుతున్నారంటూ రోడ్డెక్కారు. జోగుళాంబ గద్వాల్ జిల్లాలో ఏకంగా 20 కిలోమీటర్లు నడిచి వెళ్లి మరీ జిల్లా కలక్టర్ కు తమ గోడు వెళ్లబోసుకున్నారు. తమపై వేధింపులకు పాల్పడుతున్న ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జోగుళాంబ గద్వాల్ జిల్లా బీచుపల్లి బాలుర గురుకుల పాఠశాల విద్యార్థుల ఆందోళన సంచలనంగా మారింది. తమను వేధిస్తున్న ప్రిన్సిపల్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలంటూ సుదీర్ఘ నిరసన ర్యాలీ చేపట్టారు. బిచుపల్లిలోని గురుకులం నుంచి గద్వాల్ జిల్లా కలక్టరేట్‌కు వరకు ఏకంగా 20కిలోమీటర్లు నడిచి వెళ్ళారు. జిల్లా కలక్టర్ సంతోష్ ను కలిసి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ వేధింపులకు గురి చేస్తున్నాడని మాకు ఈ ప్రిన్సిపల్ వద్దని విజ్ఞప్తి చేశారు. ఉద్దేశ్య పూర్వకంగానే తమని వేధిస్తున్నాడని విన్నవించారు. బీచుపల్లి బాలుర గురుకుల పాఠశాలలో ఆరవ తరగతి నుంచి ఇంటర్ మీడియట్ వరకు విద్యార్థులు ఉన్నారు. సుమారు 620మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇందులో 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులు ర్యాలీగా వెళ్లి జిల్లా కలక్టర్ కు ప్రిన్సిపల్ పై ఫిర్యాదు చేశారు. హాస్టల్లో భోజనం సరిగా లేదని ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్తే టార్గెట్ చేసి కొడుతున్నాడని ఆరోపించారు. విద్యార్థులను చూడటానికి వచ్చిన తల్లిదండ్రులపై సైతం అకారణంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాడని చెబుతున్నారు. ఎదురుతిరిగిన విద్యార్థులను సస్పెండ్ చేసి ఆ సీట్లను కొత్తవారికి అమ్మేస్తున్నడని విద్యార్థులు ఆరోపించారు. విద్యార్థుల నుంచి ఫిర్యాదు స్వీకరించిన జిల్లా కలక్టర్ వారికి భరోసా కల్పించారు.విచారణ జరిపి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అయితే విద్యార్థులు హాస్టల్ కి వెళ్లేందుకు మాత్రం నిరాకరించారు. ప్రస్తుత ప్రిన్సిపల్ విధుల్లో ఉంటే తమపై ఇంకా ఎక్కువ వేధింపులకు గురిచేస్తాడని కలక్టరేట్ ముందు ఆందోళన నిర్వహించారు. దీంతో ప్రిన్సిపల్ విధుల్లో ఉండడని హామీ ఇవ్వడంతో పాఠశాలకు తిరుగు ప్రయాణం అయ్యారు. ఇక ప్రిన్సిపల్ వ్యవహారాన్ని అటు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు విద్యార్థులు. వెంటనే అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే విద్యార్థులను ప్రత్యేక వాహనాల్లో గురుకులం వద్దకు పంపించారు.

కాశ్మీర్ లేకుండా భారత చిత్రపటం

మొదటిపేజీ తరువాయి..

భాగంగా చిత్రీకరించడం ద్వారా భారతదేశ సార్వభౌమాధికారాన్ని పూర్తిగా అగౌరవపరుస్తుంది‘ అని నిందించింది. ఇదంతా కేవలం తమ ఓటు బ్యాంకుని సంతోషపెట్టడానికే అని, ఇది సిగ్గుచేటని బీజేపీ పోస్ట్ చేసింది. బీజేపీ సీనియర్ నేత షెహజాద్ పూనావాలా ఈ వివాదంపై స్పందిస్తూ.. ఇది ‘భారత్ టోడో, తుక్డే-తుక్డే‘ ఆలోచనల్ని నొక్కి చెబుతోందని అన్నారు.‘రాహుల్ గాంధీ కాశ్మీర్ పాకిస్తాన్‌లో భాగం కావాలనుకునే ఇల్హాన్ ఒమర్‌తో సమావేశమవుతారు. సోనియా గాంధీ కాశ్మీర్ పాకిస్తాన్‌కి ఇవ్వాలనే సంస్థకు సహ అధ్యక్షురాలు‘ అని పూనావాలా అన్నారు. పాక్ పాటలు పాడటం, పాకిస్తాన్‌కి జమ్మూ కాశ్మీర్‌ని అప్పగించడం కాంగ్రెస్ ఎజెండాగా ఉందని పూనావాలా దుయ్యబట్టారు. మరో బీజేపీ నేత అమిత్ మాల్వియా స్పందిస్తూ.. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాల్లో భాగం, ఇది భారత ముస్లింలు పాకిస్తాన్‌కి మరింత విధేయులుగా ఉన్నారని సూచిస్తోందని, కాంగ్రెస్ కొత్త ముస్లింలీగ్ అని విమర్శించారు. బెళగావిలో కాంగ్రెస్ 'నవ సత్యాగ్రహ్ బైఠక్' (సీడబ్ల్యూసీ సమావేశం) ప్రారంభమైంది. జెండా ఎగురవేసి కార్యక్రమాన్ని పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరంభించారు. ఈ సందర్భంగా హస్తం పార్టీ ఏర్పాటు చేసిన బ్యానర్‌ల కారణంగా దుమారం చెలరేగింది. అందులో భారత చిత్రపటాన్ని తప్పుగా చూపడమే అందుకు కారణం. దీంతో కాంగ్రెస్‌పై భాజపా విమర్శల బాణాలు ఎక్కుపెట్టింది. ‘బ్యానర్‌లోని భారత చిత్రపటంలో జమ్మూకశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాలు కనిపించకుండా పోయాయి. కశ్మీర్‌ను పాకిస్థాన్‌లో భాగం చేసేలా చిత్రపటాన్ని వక్రీకరించింది. దీన్ని ప్రదర్శించడం భారత సార్వభౌమాధికార గౌరవానికి భంగం కలిగించడమే అవుతుంది. ఓట్ల బ్యాంకును పెంచుకునేందుకే ఇందతా చేస్తోంది. నిజంగా ఇది సిగ్గుచేటు..! తక్షణమే బ్యానర్లు తొలగించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి‘ అంటూ సీఎం సిద్ధరామయ్యను భాజపా 'ఎక్స్' (ట్విటర్) వేదికగా డిమాండ్ చేసింది. ‘గాంధేయ భారత్ పేరుతో కొందరు కాంగ్రెస్ వ్యక్తులు దేశ చిత్రపటాన్ని వక్రీకరించారు. స్వార్థం, బుజ్జగింపు రాజకీయాల కోసం కాంగ్రెస్ ఎలాంటి పని చేయడానికైనా సిద్ధంగా ఉంటుందనడానికి ఈ బ్యానర్లే నిదర్శనం. భారత ఐక్యత, సమగ్రతను కాపాడతామంటూ ప్రమాణం చేసిన కాంగ్రెస్ నేతలు వాటిని ఉల్లంఘించడం ఆందోళనకరం. చిత్రపటంలో కొన్ని ప్రాంతాలను తొలగించేందుకు కారణం ఏంటి..? ఇది ఆ పార్టీ కుట్రలో భాగమా..?‘ అని భాజపా నేత సుధాంశు త్రివేది ప్రశ్నించారు. దేశాన్ని అస్థిర పరిచేందుకు యూఎస్ పెట్టుబడిదారు జార్జ్ సోరోస్‌తో కాంగ్రెస్ చేతులు కలిపిందని తీవ్ర ఆరోపణలు చేశారు. దీనిపై స్పందించిన హస్తం పార్టీ ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలను ఖండించింది. ఆ బ్యానర్లను తమ పార్టీ అధికారికంగా పెట్టింది కాదని.. ఎవరో అనుచరులు పెట్టి ఉండొచ్చు అని పేర్కొంది.

ఆర్థిక సంస్కర్త హస్తమయం

మొదటిపేజీ తరువాయి..

అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన ఆయన.. ఆ తర్వాత 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించారు. దేశాన్ని సుదీర్ఘకాలంపాటు పాలించిన ప్రధానుల్లో ఒకరిగా నిలిచారు. మన్మోహన్ సింగ్ సెప్టెంబర్ 26, 1932లో అప్పటి అవిభక్త భారతదేశంలోని ప్రస్తుత పాకిస్తాన్ పంజాబ్ లోని గాహ్‌లో జన్మించారు. ఆక్స్‌ఫర్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్‌లో డాక్టరేట్ పొందారు. ప్లానింగ్ కమిషన్ చీఫ్‌గా, ఎకనామిక్ అడ్వైజర్‌గా భారత ప్రభుత్వంలో కీలక పదవుల్లో పనిచేశారు. 1991లో అప్పటి పీవీ నరసింహారావు ఆయనను తన మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా తీసుకున్నారు. భారత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన వ్యక్తిగా, సంస్కరణలకు శ్రీకారం చుట్టిన వ్యక్తిగా మన్మోసింగ్ ఘనత వహించారు. 2004 నుంచి 2014 వరకు యూపీఏ హయాంలో పదేళ్లపాటు భారత ప్రధానిగా పనిచేశారు. ఈ సంవత్సరం ప్రారంభంలో రాజ్యసభ నుంచి పదవీ విరమణ చేశారు. 33 సంవత్సరాల తర్వాత ఎగువ సభలో తన రాజకీయ ప్రస్థానాన్ని ముగించారు. పీవీ.నరసింహారావు నేతృత్వంలోని ప్రభుత్వంలో జూన్ 1991లో ఆర్థిక మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అస్సాం నుంచి ఎగువ సభలో ఐదు పర్యాయాలు ప్రాతినిధ్యం వహించారు. 2019లో రాజస్థాన్‌కు మారారు. పార్లమెంటులో పెద్ద నోట్ల రద్దును మన్మోహన్ సింగ్ వ్యతిరేకించారు. దీన్ని ‘వ్యవస్థీకృత దోపిడీ మరియు చట్టబద్ధమైన దోపిడీ‘గా మన్మోహన్ అభివర్ణించారు.మన్మోహన్ మృతికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ, సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గే,రాహుల్ గాంధీ, ప్రియాంక, రాబర్ట్ వాద్రా, సిఎంరేవంత్ రెడ్డి తదితరులు సంతాపం ప్రకటించారు. ఆయన దేశానికి సేసిన సేవలను కొనియాడారు.

కథ క్లైమాక్స్!

మొదటిపేజీ తరువాయి..

వశిష్ట సురేష్ బాబు, సుధాకర్ రెడ్డి, గోపి ఆచంట, శ్యాంప్రసాద్ రెడ్డి, బీవీఎస్ ప్రసాద్ , కె.ఎల్ నారాయణ, మైత్రీ రవి, నవీన్ తదితరులు హాజరయ్యారు. మొత్తం సినీ పరిశ్రమ నుంచి 36 మంది సభ్యులు పాల్గొనగా వారిలో 12 మంది నిర్మాతలు,13 మంది దర్శకులు,11 మంది నటులు ఉన్నారు. ఇక ప్రభుత్వంతరుపున రేవంత్ రెడ్డి తో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. కాగా, మెగాస్టార్ చిరంజీవి విదేశాలలో ఉండటంతో ఈ బేటికి హాజరుకాలేకపోయినట్లు సమాచారం. ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి వివిధ ప్రతిపాదనలు సినీ పరిశ్రమ ప్రతినిధుల ముందు రేవంత్ ఉంచారు.యాంటీ డ్రగ్స్ క్యాంపెయిన్ కు సహకరించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో సినిమా హీరో హీరోయిన్ లు పాల్గొనాలని ప్రతిపాదించారు. ఇక కొత్తగా విధించే టికెట్ల ధరలపై విధించే సెస్‌ను ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కి వినియోగిస్తామని పేర్కొన్నారు. అలాగే ఇకపై సినీ ర్యాలీలు నిషేధిస్తామన్న కులగణన సర్వేపై ప్రచారానికి సహకరించాలి. ప్రభుత్వం టిక్కెట్ ధరలు,బెన్ ఫిట్ షోలు,అదనపుషోలపై సత్వరమే నిర్ణయం తీసుకోలేమని అంటూ ప్రస్తుతానికి టికెట్ ధరలు,బెన్ ఫిట్ షోల విషయంలో అసెంబ్లీలో తాను మాట్లాడిన మాటలకు కట్టుబడి ఉన్నానని రేవంత్ చెప్పారు. శాంతిభద్రతల విషయంలో రాజీ లేదని కూడా స్పష్టం చేశారు. ఇక నుంచి సినిమా హీరోలు, హీరోయిన్స్ తోపాటు సినీ ఇండస్ట్రీలోని వారు తమ భద్రత విషయంలో తీసుకుని బౌన్సర్లపై సీరియస్ గాఉంటామని అభిమానులను కంట్రోల్ చేయాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే అని తేల్చేశారు సీఎం రేవంత్.ఇదే సమయంలో సినీఇండస్ట్రీ పెద్దలకు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధిలో తెలంగాణ రైజింగ్‌లో సినీ ఇండస్ట్రీకి సోషల్ రెస్పాన్సిబులిటీ ఉండాలని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా క్యాంపెయిన్ చేయాలని సూచించారు. మహిళా భద్రత క్యాంపెయిన్ విషయంలో చొరవ తీసుకోవాలని సలహా ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి. ఇక రాష్ట్రంలోని టెంపుల్ టూరిజం, ఏకో టూరిజంలను ప్రమోట్ చేయాలని తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పెట్టుబడుల విషయంలోనూ ఇండస్ట్రీ నుంచి సహకారం కావాలని సూచించారు సీఎం.తెలుగు సినిమా ఇండస్ట్రీకి ప్రభుత్వం నుంచి భరోసా ఉంటుందని అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ఎవరికీ ఎలాంటి ఆందోళనలు వద్దని స్పష్టం చేశారు. ఇదే సమయంలోనే ప్రభుత్వం తరపున సామాజిక కోణంలో సహకరించాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి. అలాగే ఐటి పరిశ్రమ లాగా సినీ పరిశ్రమ కూడా తెలంగాణలో మరింత విస్తరించాలని కోరుకుంటున్నామని అందుకు అవసరమైన సహకారం తమ నుంచి ఎప్పుడు ఉంటుందని పేర్కొన్నారు. ఇక చిత్ర పరిశ్రమ, ప్రభుత్వానికి వారధిగా ఉండేందుకు దిల్ రాజును ఎఫ్ డీసీ ఛైర్మన్ గా నియమించామన్నారు.

సినీ ప్రముఖులకే సినిమా...

ఎప్పుడు లేని విధంగా పుష్ప 2కి టికెట్ ధరలపెంపు, అదనపు షోలకు అనుమతి ఇచ్చామని,ఐతే సంధ్య థియేటర్ తొక్కిసలాటలో మహిళ చనిపోతే చిత్ర పరిశ్రమ సైలెంట్ గా ఉండటంతో తాను సీరియస్ యాక్షన్ తీసుకోవలసి వచ్చిందన్నారు. ఈ సమయంలో సంధ్య థియేటర్ సంఘటన వీడియోను సినీ ప్రతినిధులకు చూపించారు రేవంత్.

రాష్ట్రా నికి వచ్చే పెట్టుబడుల విషయంలోనూ ఇండస్ట్రీ నుంచి సహకారం

ఇదే సమయంలో సినీ ఇండస్ట్రీ పెద్దలకు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లో తెలంగాణ రైజింగ్ లో సినీ ఇండస్ట్రీకి సోషల్ రెస్పాన్సిబులిటీ ఉండాలని డ్రగ్స్ కు వ్యతిరేకంగా క్యాంపెయిన్ చేయాలని సూచించారు మహిళా భద్రత క్యాంపెయిన్ విషయంలో చొరవ తీసుకోవాలని సలహా ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. ఇక తెలంగాణ రాష్ట్రంలోనిటెంపుల్ టూరిజం,ఎకో టూరిజంలను ప్రమోట్ చేయాలని తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పెట్టుబడుల విషయంలోనూ ఇండస్ట్రీ నుంచి సహకారం కావాలని సూచించారు సీఎం.తెలుగు సినిమా ఇండస్ట్రీకి ప్రభుత్వం నుంచి భరోసా ఉంటుందని అన్ని సమస్యలను పరిష్కరిస్తామని ఎవరికీ ఎలాంటి ఆందోళనలు వద్దని స్పష్టం చేశారు. ఇదే సమయంలోనే ప్రభుత్వం తరపున సామాజిక కోణంలో సహకరించాలని సూచించారు సీఎం రేవంత్ రెడ్డి.

ఐటి పరిశ్రమ లాగా సినీ పరిశ్రమ కూడా మరింత విస్తరించాలి

ఐటి పరిశ్రమ లాగా సినీ పరిశ్రమ కూడా తెలంగాణలో మరింత విస్తరించాలని కోరుకుంటున్నామని అన్నారు రేవంత్. అందుకు అవసరమైన సహకారం తమ నుంచి ఎప్పుడు ఉంటుందని పేర్కొన్నారు. అందరు సీఎంలు ఇండస్ట్రీని బాగానే చూసుకున్నారు.రాఘవేందర్ రావు. అందరు సీఎంలు ఇండస్ట్రీని బాగానే చూసుకున్నారని రాఘవేందర్ రావు అన్నారు.ఈ ప్రభుత్వం కూడా తమకుమద్దతిస్తున్నదని చెప్పారు దిల్ రాజును ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు.తెలంగాణ అద్భుతమైన టూరిస్ట్ స్పాట్‌లు ఉన్నాయని రాఘవేందర్ రావు అన్నారు.అలాగే గతంలోచంద్రబాబు చిల్డ్రన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ హైదరాబాద్ లో చేశారని, ఇప్పుడు కూడా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను హైదరాబాద్‌లో నిర్వహించాలని రేవంత్ రెడ్డికి సూచించారు రాఘవేందర్ రావు.

హైదరాబాద్ వరల్డ్ సినిమా కేపిటల్ కావాలి : నాగార్జున

హైదరాబాద్ వరల్డ్ సినిమా కేపిటల్ కావాలి. హైదరాబాద్ యూనివర్సల్ లెవల్ లో స్టూడియో సెటప్ ఉండాలని నాగార్జున అన్నారు. ప్రభుత్వం కేపిటల్ ఇన్సెంటివ్స్ ఇస్తేనే సినిమా పరిశ్రమ గ్లోబల్ స్థాయికి ఎదుగుతుందని నాగార్జున అన్నారు. అలాగే హైదరాబాద్ వరల్డ్ సినిమా కేపిటల్ కావాలన్నదే మా కోరిక అని నాగార్జున అన్నారు.ప్రపంచ చలన చిత్ర పరిశ్రమకు హైదరాబాద్ అడ్డా గాఉండాలని తాము భావిస్తున్నట్లు నిర్మాత శ్యామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు.

సంధ్య థియేటర్ ఘటన మమ్మల్ని కూడ బాధించింది: మురళీమోహన్

ప్రపంచ సినీ రంగంలో పోటీ గణనీయంగా పెరిగిందని, దీంతో ప్రచారం కోసమే అధిక వ్యయం చేయాల్సొస్తుందని వెటరన్ నటుడు మురళీమోహన్ ముఖ్యమంత్రి రేవంత్ దృష్టికి తెచ్చారు. సంధ్య థియేటర్ ఘటన మమ్మల్ని బాధించిందని అన్నారు. ఇటువంటి సంఘటన పునరావృతం కాకుండా జాగ్రత్తలుతీసుకుంటామని చెప్పారు.

మర్రి చెన్నారెడ్డి, అక్కినేని వల్లే పరిశ్రమ హైదరాబాద్‌కు : త్రివిక్రమ్

మాజీ ముఖ్యమంత్రి మర్రిచెన్నారెడ్డి, అక్కినేనివల్లే పరిశ్రమ హైదరాబాద్‌కి వచ్చిందని త్రివిక్రమ్ అన్నారు.ఆ తర్వాత అధికారం చేపట్టిన ముఖ్యమంత్రులు తెలంగాణలో చిత్ర పరిశ్రమ మరింత అభివృద్ధి చెందేందుకు కృషిచేశారని తెలిపారు. అదే విధంగా రేవంత్ రెడ్డి సర్కార్ కూడా ముందుకు నడుస్తున్నదని దర్శకుడు త్రివిక్రమ్ చెప్పారు.

ప్రభుత్వంపై తమకు నమ్మకం ఉంది : దగ్గుబాటి సురేష్‌బాబు.

ప్రభుత్వంపై తమకు నమ్మకం ఉందన్నారు నిర్మాత దగ్గుబాటి సురేష్‌బాబు. హైదరాబాద్‌ను ఇంటర్నేషనల్ ఫిల్మ్ డెస్టినేషన్ చేయాలనేది డ్రీమ్ అని పేర్కొన్నారు ప్రభుత్వ సాయంతోనే ఆరోజుల్లో చెన్నై నుంచి ఇండస్ట్రీ హైదరాబాద్‌కి వచ్చిందని సురేష్‌బాబు అన్నారు. అలాగే నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సహా అన్ని ఏజెన్సీలకు హైదరాబాద్ కేరాఫ్‌గా ఉండాలని సురేష్‌బాబు అన్నారు.

డ్రగ్స్ నిర్మూలన ప్రచారంలో నటులు పాల్గొంటారు: ఎఫ్డీసీ ఛైర్మన్ దిల్ రాజు

ముఖ్యమంత్రితో భేటి అనంతరం మీడియాతో మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనలోప్రభుత్వానికి అన్ని విధాల సహకరిస్తామని ఎఫ్ డీసీ ఛైర్మన్ దిల్ రాజు చెప్పారు. డ్రగ్స్ నిర్మూలనప్రచారకార్యక్రమాల్లో సీనీ నటులు పాల్గొంటారని చెప్పారు. ముఖ్యమంత్రి చేసిన పలు సూచనల కు తాము సానుకూలంగా స్పందించి నట్లు చెప్పారు. హైదరాబాద్ లో కూడా హాలీవుడ్ షూటింగ్ లు జరగాలని రేవంత్ అభిప్రాయపడ్డట్లు అందుకు తగ్గ మౌళిక సదుపాయల కల్పనకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తెలుగు పరిశ్రమను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వానికి తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని ప్రభుత్వం కోరిందన్నారు. దీనిపై ఒక నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు దిల్ రాజు.

టికెట్ ధరలు పెంపు, బెన్‌ఫిట్ షోలు అనేవి చిన్న సమస్యలు: దిల్ రాజు

టికెట్ ధరలు పెంపు, బెన్ ఫిట్ షోలు అనేవి చాలా చిన్న సమస్యలని అంతకంటే పెద్ద సమస్యలు చిత్ర పరిశ్రమలో ఉన్నాయన్నారు. వాటిని రేవంత్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. సినీ పరిశ్రమ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తమకు అండగా ఉంటుందని రేవంత్ తమకు భరోసా ఇచ్చారని దిల్ రాజు ఈ సందర్భంగా అన్నారు.

రేవంత్‌కు సోఫా పంపాల్సిందే

ఎక్స్ వేదికగా అంబటి సెటైర్లు

గుంటూరు - నీలగిరివార్త :
ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలపై తరచూ విమర్శలు చేసే వైసీపీ నేత అంబటి రాంబాబు ఈసారి రేవంత్ రెడ్డిని టార్గెట్ చేశారు. సినీ ప్రముఖులు ఆయనతో భేటీ అయిన టైంలో ఓ సెటైరిక్ పోస్టు పెట్టారు. ఎక్స్ వేదికగా పూర్తి పరిష్కారానికి 'సోఫా' చేరాల్సిందేనంటూ రాసుకొచ్చారు. పుష్ప-2లో 'సోఫా' సీన్స్ ఉంటాయి. తనకు వ్యతిరేకంగా ఉన్న వాళ్లను కొనేందుకు, తనకు అనుకూలంగా పని చేసే వాళ్లకు పుష్పరాజ్ 'సోఫా' పంపిస్తుంటారు. అందులో భారీ స్థాయిలో డబ్బు ఉంచి పంపిస్తుంటారు. అదే అంశాన్ని అంబటి రాంబాబు ప్రస్తావించారు. అంటే డబ్బులు ఇస్తే సినిమా ఇండస్ట్రీ సమస్యలు పరిష్కరిస్తామంటూ అర్థం వచ్చేలా ఆయన ఈ ట్వీట్ చేశారు. సంధ్య థియేటర్ కేసులో మొదటి నుంచి అల్లు అర్జున్‌ను వైసీపీ వెనకేసుకొచ్చింది. అల్లు అర్జున్‌ను అనవసరంగా రేవంత్ ప్రభుత్వం అరెస్టు చేసిందని ఆరోపించింది. ఇందులో ఏపీలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం పాత్ర ఉందని విమర్శలు కూడా చేసింది.

ప్రమాదంలో గాంధీ వారసత్వం

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ అధ్యక్షుడవ్వడం పార్టీకి, స్వాతంత్ర్య ఉద్యమానికి మలుపు అని ఆమె తన సందేశంలో పేర్కొన్నారు. స్వాతంత్ర్యం కోసం ఎలాంటి పోరాటం చేయని సంస్థలు మహాత్మా గాంధీని తీవ్రంగా వ్యతిరేకించాయని, ఒక విషతుల్యమైన వాతావరణాన్ని ఏర్పాటు చేశాయని, వీటి వల్లే ఆయన హత్య జరిగిందని, కేంద్రంలో అధికారంలో ఉన్న వారి వల్ల గాంధీ ఘటన ప్రమాదంలో పడిందని అన్నారు. న్యూఢిల్లీలో అధికారంలో ఉన్నవారు, వారి సిద్ధాంతాలు, సంస్థల నుంచి మహాత్ముడి వారసత్వానికి ముప్పు ఉందని చెప్పారు.

సినిమా వాళ్లను బెదిరించే ప్రయత్నం

మొదటిపేజీ తరువాయి..

తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను గురువారం భారాస నేతలు పరామర్శించారు. ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వివేకానంద, బండారు లక్ష్మారెడ్డి, సీనియర్ నేతలు ఎర్రబెల్లి దయాకర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, నవీన్ రావు తదితరులు ఆసుపత్రికి చేరుకుని బాలుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ప్రకటించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ‘శ్రీతేజ్‌కు మెరుగైన వైద్యం అందిస్తున్నట్టు కిమ్స్ డాక్టర్లు చెప్పారు. బాలుడు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం. శ్రీతేజ్ తండ్రి భాస్కర్‌కు మనోధైర్యం ఇమ్మని కేసీఆర్ ఆదేశించారు. మృతిచెందిన రేవతి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాం.

చిల్డ్రన్స్ డేను మార్చాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

దివస్ వేడుకలు జరుపుకుంటున్నామని అన్నారు. ప్రధానమంత్రి మోడీ వీర్ బాల్ దివస్‌ను యావత్ భారతదేశానికి స్ఫూర్తిదాయకంగా నిర్వహించాలని పిలుపునిచ్చారని పేర్కొన్నారు. డిసెంబరు 2022లో సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో వీర్ బాల్ దివస్ కార్యక్రమాలు మొదటి సారిగా నిర్వహించబడ్డాయని కేంద్రమంత్రి తెలిపారు. సాహిబ్‌జాదా జోరావర్ సింగ్, సాహిబ్‌జాదా ఫతే సింగ్‌ల ధైర్యం, త్యాగాలకు నివాళి అర్పించడం జరిగిందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. నవంబర్ 14 బాలల దినోత్సవం జరుపుకుంటున్నాం.. ఆ రోజుకు బాలల దినోత్సవం జరుపుకోవడానికి సంబంధం లేదని అభిప్రాయపడ్డారు. మార్చాల్సిన అవసరం ఉంది.. డిసెంబర్ 26 చిల్డ్రన్ డే జరుపుకోవడానికి సరైన రోజని కిషన్ రెడ్డి వెల్లడించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor(vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor(vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శుక్రవారం
27-12-2024

పోపా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో గణేష్ నగర్ లోని పవర్ లూమ్ కార్మికులకు మెడికోవర్ హాస్పిటల్ కరీంనగర్ వారి సౌజన్యంతో హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా పోపా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల పున్నంచం దర్ 21 వార్డు కౌన్సిలర్ వేముల రవి మాట్లాడుతూ పవర్ లూమ్ కార్మికుల ఆరోగ్య సమస్యలు పరిష్కరిచడం కోసం హెల్త్ చెకప్ చేయడం జరుగుతుందని అన్నారు పోపా ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ హెల్త్ క్యాంపులు కార్మికుల పిల్లల కోసం పాలిటెక్నిక్ ఎంట్రన్స్ శిక్షణ స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ కోసం శిక్షణ ప్రతిభ పురస్కారాలు అందించడం లాంటి కార్యక్రమాల ద్వారా కార్మికుల్లో వారి పిల్లల్లో ఆత్మ విశ్వాసం పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు బ్లడ్ ప్రెషర్ డయాబెటిస్ ఈసిజి పరీక్షలు నిర్వహించడం జరిగింది ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్ డాక్టర్ కె.శ్రీకాంత్ డెంటల్ డాక్టర్ శివరామకృష్ణ మెడికో సంజన లు వైద్య పరీక్షలు నిర్వహించారు వైద్య శిబిరంలో 200 మంది కార్మికులు వైద్య పరీక్షలు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో 21వ వార్డు కౌన్సిలర్ వేముల రవి డాక్టర్ శివరామకృష్ణ పోపా ప్రతినిధులు నాగుల శ్రీనివాస్ చిట్యాల రత్నాకర్ వాసాల హరి ప్రసాద్ కొక్కుల శ్రీనివాస్ కనుకుంట్ల మధు బొల్లి భగవాన్ ఆంకారపు జ్ఞానోబ కోడం శ్రీనివాస్ దాసరి తిరుమల అలువాల ఈశ్వర్ ఆడేపు చక్రపాణి రాము నరేష్ రాజు మైండ్ కేర్ సెంటర్ సిబ్బంది బూర్ల శ్రీమతి రాపెల్లి లత వేముల అన్నపూర్ణ లు పాల్గొన్నారు.

మాంసాహార ప్యాకెట్లు పంచిన వారిపై చర్యలు తీసుకోండి ఈవో వినోద్ రెడ్డి

రాజన్న ఆలయ సన్నిధిలో సంప్రోక్షణ కార్యక్రమం

బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఉన్న

ప్రకటన విడుదల చేసిన ఆలయ ఈవో వినోద్ రెడ్డి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ సన్నిధిలో నిన్న సాయంత్రం కొంతమంది వ్యక్తులు మాంసాహారంతో కూడిన భోజన ప్యాకెట్లను అందివ్వడం వల్ల ఆలయ కార్య నిర్వహణ అధికారి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో దీనిపై బాధ్యులైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా హిందూ మతానికి చెందిన భక్తుల మనోభావాలకు భంగం వాటిల్లడం పట్ల రాజన్న ఆలయ సన్నిది తో పాటు గుడి చెరువు పరిసరాలు ఆలయ పశ్చిమ వైపున ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో పుణ్య వచన సంప్రోక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రకటన విడుదల చేశారు ఈ కార్యక్రమంలో వరి నర్సయ్య పూజారి సురేష్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మహత్య చేసుకున్న పోలీస్‌ల కుటుంబాలను పరామర్శించిన మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

జిల్లా ఆస్పత్రిలో బిక్కనూర్ ఎస్సై సాయికుమార్, కానిస్టేబుల్ శ్రుతి, కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్. ఎస్సై సాయికుమార్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన షబ్బీర్ అలీ. నిఖిల్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.పోలీసు ఉన్నత అధికారులతో ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ మాట్లాడుతూ, అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువులో ముగ్గురు మృతి చాలా బాధాకరం. ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కావు. ఎస్సై సాయికుమార్ కు పోలీస్ శాఖలో మంచి పేరుంది. ఆయన భార్య బీఈడీ చేసింది. ఆమెకు ఉద్యోగం వచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా. కానిస్టేబుల్ కుటుంబంలో కూడా ఒకరికి ఉద్యోగం వచ్చేలా ప్రయత్నం చేస్తా. విచారణ అనంతరం నిఖిల్ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తా అన్నారు.

కామారెడ్డి పట్టణంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీల వైఫల్యాలు

తనిఖీలు చేయాలంటే భయపడుతున్న వైనం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ఢిల్లీవాల స్వీట్ హోమ్స్ షాప్ లో స్టీల్స్ పాత్రలు తోమే స్టీల్ స్క్రబ్బర్ స్వీట్ ముక్కలలో వచ్చిన వైనం , పట్టించుకోని ఫుడ్ ఇన్స్పెక్టర్స్ , నామమాత్రంగా తనిఖీలు, ఫుడ్ ఇన్స్పెక్టర్ ఫోనే చేస్తే అందుబాటులోని వైనం, ఫోన్ లో మాట్లాడితే మీరు ఏదైనా ఇవ్వాలనుకుంటే రాతపూర్వకంగా ఇవ్వాలని జర్నలిస్టులకు హుకుం జారీ చేస్తున్న అధికారులు. కామారెడ్డి పట్టణంలో ఇంత జరుగుతున్న తనిఖీలు చేయకపోవడం ద్వారానే ఇలాంటివి తరచూ జరుగుతున్నాయని బాధితులు ఆవేదన. ఢిల్లీ వాల స్వీట్స్ షాప్ లో స్వీట్స్ తీసుకెళ్లి ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ తీసి చూస్తే స్వీట్‌లలో స్టీల్స్ స్క్రబ్బర్స్ రావడం ఏంటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ముందుగా చిన్న పిల్లలు తిని ఉంటే చిన్నపిల్లలు చనిపోయే పరిస్థితి ఉండేదని , ముఖ్యంగా చెప్పాలంటే ఫుడ్ ఇన్స్పెక్టర్స్ తనకి లేకపోవడం ద్వారానే ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఢిల్లీ వాల స్వీట్స్ షాపును వెంటనే మూసివేయాలని డిమాండ్ చేస్తున్నారు. అసలు కామారెడ్డిలో స్వీట్ షాప్ పెట్టాలంటే నిబంధనలకు అతీతంగా స్వీట్ షాప్స్ పెడుతున్నారు, కానీ షాపులను తనిఖీ



చేయడంలో ఫుడ్ ఇన్స్పెక్టర్లు నిర్లక్ష్యం నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు అందుకే ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. ఈ విషయం పైన జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి వెంటనే ఒక సీట్ హోమ్ షాప్ కాకుండా అన్ని హోటల్ను కూడా తనకి చేయాలని కోరుకుంటున్నారు.

ఆసిఫాబాద్ కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న నిరసన దీక్ష

పాల్గొన్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డా. ప్రసన్న హరికిృష్ణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవని వారి డిమాండ్లకు ప్రభుత్వం వెంటనే చట్టబద్దత కల్పించాలని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం ఆసిఫాబాద్ కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవదిక సమ్మె శిబిరాన్ని సందర్శించారు. వారికి సంఘీబావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. విద్యాశాఖ లో భాగంగా పని చేస్తూ, గత 17 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు చట్టబద్ధంగా నియమించబడ్డారని వారిని రెగ్యులరైజ్ చేయాలన్నారు. లేదంటే ప్రభుత్వం పే స్కేల్ అమలు చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్నటువంటి అన్ని వసతులు కల్పించాలని వీరి న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం అమలు చేయాలన్నారు. 2023 లో ఇదే సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెను విరమింపజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు వీరి సమస్యలను పరిష్కరించాలని

అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష బాధ్యులు మరియు ఉద్యోగులు, ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు.

వేములవాడ పట్టణ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు మరియు హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా..

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి రాజన్న దర్శనం కోసం నిత్యం వేలాది మంది భక్తుల వాహనాలు వేములవాడకి వస్తుంటాయని వాటిని దృష్టిలో ఉంచుకోని ట్రాఫిక్ అంతరాయం కల్గకుండా పకడ్బందీగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు స్టేషన్ పరిధిలోని నాంపల్లి నందికమాన్ తిప్పాపూర్ బస్టాండ్ కోరుట్ల బస్టాండ్ వంటి కొన్ని ముఖ్య ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యల పైనా దృష్టికి రావడం జరిగిందని ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు పట్టణ పరిధిలో పలు జంక్షన్ లలో ఉన్న రోడ్డు సంబంధిత ఇబ్బందులను ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆయా ప్రాంతాల్లో అందరితో కలిసి ముందుకు వెళ్లి ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేయడం జరుగుతుదని ప్రస్తుతం ఆర్ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో కొత్తగా సిబ్బందిని కేటాయించి ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు స్టేషన్ పరిధిలో పకడ్బందీగా విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టిపెట్టి క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు చేస్తూ వేములవాడ పట్టణ పరిధిలో స్పెషల్ టీం ఏర్పాటు చేయడంతో పాటు 5మందితో యాక్షన్ టీం ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో భాగంగా పట్టణ పరిధిలో 12 లోకేషన్లు గుర్తించి ప్రతి గంటకు ఒకసారి అక్కడి పరిస్థితులను పరిశీలిస్తూ నిరంతరం భద్రత చర్యలను చేపట్టడం జరుగుతుందన్నారు పట్టణ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని రౌడీ షీటర్లు మరియు హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ట్రాపిక్ ఎస్ఐ రాజు ఎస్ఐ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆయుష్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో గ్రేడింగ్ బెల్ట్ టెస్ట్

ముఖ్యఅతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ఆయుష్మ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 29న పట్టణంలోని మీనాక్షి ప్లాజా లోని అకాడమీలో గ్రేడింగ్ బెల్ట్ టెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయుష్మ అకాడమీ ఫౌండర్ డైరెక్టర్ టి. చైతన్య మాస్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొప్ప కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు కరాటే ద్వారా ఆత్మరక్షణతో పాటు శారీరక దారుఢ్యం మానసిక ప్రశాంతత అలవాటు పడి మంచి క్రమశిక్షణతో విద్యార్థులు ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేస్తారని తెలిపారు. ఈ గొప్ప కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు అందరూ ఆహ్వానితులేనని అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఎస్సై, మహిళా కానిస్టేబుల్ సహా మరో వ్యక్తి చెరువులో దూకి ఆత్మహత్య..?

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లాలో సంచలన ఘటన చోటుచేసుకుంది. ఓ ఎస్సై సహా మహిళా కానిస్టేబుల్ చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డట్టుగా తెలుస్తోంది. ఇద్దరితో పాటు మరొక వ్యక్తి కూడా ఆత్మహత్యకు పాల్పడినట్టుగా సమాచారం. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. కామారెడ్డి జిల్లాలోని భిక్కనూర్ ఎస్సై సాయికుమార్ గత రెండు రోజులుగా కనిపించడం లేదు. బుధవారం సాయంత్రం బీబీపేట పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్గా పనిచేస్తున్న శృతి ఫోన్ కూడా పనిచేయడం లేదు. ఎస్సై సహా కానిస్టేబుల్ ఇద్దరి ఫోన్లు స్విచ్ఛాఫ్ రావడంతో పోలీసులు ట్రేసింగ్ చేయగా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు వద్ద ఉన్నట్టుగా తెలిసింది. బుధవారం రాత్రి పోలీసులు హుటాహుటిన చెరువు వద్దకు వెళ్లారు. చెరువు వద్ద ఎస్సై కారు, చెప్పులు, కానిస్టేబుల్ ఫోన్లు లభ్యమయ్యాయి. అయితే ఈ ఇద్దరితో పాటు బీబీపేట సొసైటీలో కంప్యూటర్ ఆపరేటర్గా పని చేస్తున్న నిఖిల్ కూడా ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలుస్తోంది. ప్రస్తుతం ఎస్సై, మహిళా కానిస్టేబుల్, సొసైటీ ఆపరేటర్ ముగురు ఆత్మహత్యకు పాల్పడటం సంచలనంగా మారింది. చెరువు వద్దకు జిల్లా ఎస్పీ సింధూశర్మ చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం సదాశివనగర్, బిక్కనూర్, కామారెడ్డి పట్టణ సీఐలు, ఎస్సైలు, పోలీసుల బృందం చెరువు వద్ద ఉండి బోటు సహాయంతో గాలింపు చర్యలు చేపడుతున్నారు. చెరువు పరిధి పెద్దగా, లోతుగా ఉండటంతో పాటు చీకటి కావడంతో గాలింపునకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మహిళా కానిస్టేబుల్ శృతి స్వగ్రామం గాంధారి మండల కేంద్రం. 10 సంవత్సరాలుగా పోలీసు శాఖలో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న శృతికి తల్లిదండ్రులు, చెల్లె, తమ్ముడు ఉన్నారు. పేద కుటుంబానికి చెందిన శృతి చాలా ధైర్యవంతురాలని, ఆత్మహత్య చేసుకునే పిరికితనం లేదని ఆమె సోదరుడు నటరాజ్ మాట్లాడుతూ తెలిపారు. గతంలో శృతికి పెళ్లయినప్పటికీ వ్యక్తిగత కారణాలవల్ల ఐదు సంవత్సరాల క్రితం భర్తతో విడాకులు తీసుకుందని, ప్రస్తుతం తాను ఒంటరిగా ఉంటుందని తెలిసింది. చెరువు వద్ద ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేసి ఫ్లడ్ లైట్ల వెలుతురులో రెస్క్యూ టీం గాలింపులు కొనసాగుతున్నాయి. ఎస్ఐ సాయికుమార్, మహిళా కానిస్టేబుల్ శృతిల మధ్య ఏం జరిగి ఉంటుందని, వీరిద్దరి మధ్య అధికారి, సబార్డినేట్ బంధం కాకుండా వ్యక్తిగత సంబంధం ఏమైనా ఉందా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. వీరి మధ్య ఉన్న వ్యక్తిగత సంబంధాల కారణంగానే భేదాభిప్రాయాలతో, ఇద్దరి మధ్య గొడవలు జరిగి ఆత్మహత్యకు పాల్పడి ఉంటారేమోనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయాలు పోలీసు శాఖలోని ఏ స్థాయి అధికారి ఇంతవరకు ధృవీకరించడం లేదు. వీరితో పాటు నిఖిల్ అనే వ్యక్తి వీరి మధ్యలో ఎందుకు వచ్చాడనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.

ఆపరేటర్ నిఖిల్‌కు ఏం సంబంధం

ఈ ఘటనతో నిఖిల్ కు ఎలాంటి సంబంధం ఉంటుంది, ఎందుకు ఆయన కూడా ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడనే అనుమానాలకు ఏ ఆధారము దొరకడం లేదు. ఎస్సై సాయికుమార్, మహిళా కానిస్టేబుల్ శృతిల మధ్య ఉన్న బంధం గురించి నిఖిల్‌కు ఏమైనా తెలుసా అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. భిక్కనూర్‌లో ఎస్సైగా పనిచేసే సాయికుమార్, బీబీపేటలో కానిస్టేబుల్గా పని చేసే శృతి, ఇంకా నిఖిల్ వీరు ముగ్గురు సదాశివ నగర్ మండలం పరిధిలో ఈ చెరువు వద్దకు ఎందుకు వచ్చారు? ఎప్పుడు వచ్చారు? ముగ్గురు కలిసే వచ్చారా.. లేదంటే విడివిడిగా వచ్చారా.. అనే సందేహాలకు సరైన సమాధానం దొరకడం లేదు. చెరువు వద్దకు వచ్చిన తర్వాత ఏం జరిగి ఉంటుంది? ఈ విషయంపై చర్చ జరిగి ఉంటుంది.. వీరి ఆత్మహత్యకు ప్రేరేపించిన అంత పెద్ద అంశం ఏమై ఉంటుంది.. అనే ప్రశ్నలు ప్రతి ఒక్కరి మదిని తొలిచేస్తున్నాయి.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త.

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. గురువారం మేడిపల్లి మండలం ఫీర్జధి గూడ లో నూతనంగా ఏర్పాటు చేసిన సహస్ర మెడికల్ హెూల్ సేల్ రీటైల్ శ్రీ వేంకటేశ్వర పాలి క్లినిక్ నీ ముఖ్య అతిథిగా మేయర్ అమర్ సింగ్ మరియు ఈశ్వర్ రెడ్డి తో కలిసి హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం జీవన్ కుమార్, హరి కృష్ణ, లక్ష్మినారాయణ, బాలాజీ పాల్గొన్నారు.

రేవతి కుటుంబానికి నటుడు అల్లు అర్జున్ దర్శకుడు నిర్మాత సహాయం

ముందుకు రావడాన్ని స్వాగతించిన ప్రముఖ సేవా తత్పరులు రాజమడిపడిగే

నీలగిరి వార్త:-

ఇటీవల సంధ్య థియేటర్ ఘటనలో మృతి చెందిన రేవతి కుటుంబ సభ్యులకు నటుడు అల్లు అర్జున్ కోటి రూపాయలు సహాయం ప్రకటించారు, అంతేకాకుండా నిర్మాత మరియు దర్శకుడు సుకుమార్ సుకుమార్ కూడా 50 లక్షలు 50 లక్షలు సహాయం ప్రకటించడాన్ని స్వాగతించిన ప్రముఖసేవ తత్పరులు రాజు మడిపడిగే. అంతేకాకుండా ఈనెల 24వ తారీకున రాజు కూడా సంధ్య ఫ్యామిలీని కలిసి తన వ్యక్తిగతంగా చెక్కుని అందచేసిన రాజు మడిపడిగే.

ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం కార్యాలయం నేడు ప్రారంభం

కొండ దేవయ్య అధ్యక్షులు రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం.

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం కార్యాలయం శుక్రవారం ఉదయం 10.00 గంటలకు మొదటి బైపాస్ రోడ్డులోని మున్నూరు కాపు సత్రం కు ఎదురుగా ప్రారంభించడం జరుగునన ఇట్టి కార్యాలయ ప్రారంభానికి ఉత్తర తెలంగాణ జిల్లాలలోని బీసీ కుల బాంధవులు హాజరు అయి కార్యాలయ ప్రారంభ కార్యక్రమాన్ని విజయ వంతం చేయగలరని కొండ దేవయ్యతో పాటుగా రాష్ట్ర జిల్లా బీసీ సాధికారిత సంఘాల నేతలు పొలాస నరేందర్ తుపుకారీ సత్తయ్య ఇల్లందుల వెంకటేష్ మరియు బీసీ యువజన సంక్షేమ సంఘం నేతలు అమరగొండ అజయ్ దండు వినోద్ మంతా సందీప్ వంగ వంశీ కృష్ణ చింతకుంట రాజేష్ తదితర బీసీ సంఘాల నేతలు కోరారు ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ కుల బాంధవులకు చాల అందుబాటులో ఉంటుందని కార్యక్రమాల నిర్వహణకు అనుకూలంగా సౌలభ్యంగా ఉంటుందన్న ఉద్దేశ్యం తో కార్యాలయాన్ని ప్రారంభించడం జరుగు చుండేనన్నారు.

చింతల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

ude: 15.960611
gitude: 78.993661
ation: 371.49±5 m
uracy: 4.0 m
: 26-12-2024 11:05
: Polam pilusthondhi at chinthala
Powered by NoteCam

పెద్దదోర్నాల నీలగిరి వార్త డిసెంబర్

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, చింతల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలోమండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో సాగుచేసిన మిరప, పంటను, మిరప కల్లాలను సందర్శించి గత రెండు రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాలకు పంటలలో జాగ్రత్తలను రైతులకు వివరించారు. పొలంలో ఉన్న మురుగునీటినీ కాలువల ద్వారా బయటకు తీసివేసి ఎకరానికి 30 కిలోల యూరియా మరియు 20 కిలోల పటాస్ ఎరువులను పై పాటుగా వేయాలని తెలిపారు. మరియు వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న పథకాలైన ఈ పంట నమోదు, పిఎం కిసాన్, ఫార్మర్ రిజిస్ట్రేషన్ గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వి.ఏ. ఏ. పరిపూర్ణ, ఎన్ జి ఓ ప్రతినిధి కరుణాకర్, ప్రసాద్, ఏపీసీ న్ ఫ్, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100వ సంవత్సరం ఘనంగా నిర్వహించుకున్న జిల్లా నాయకులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కార్యాలయం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. 99 సంవత్సరాలు నుండి 100 సంవత్సరాలుకి అడుగుపెట్టిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పుట్టినరోజులు ఘనంగా నిర్వహించుకున్న కామారెడ్డి జిల్లా నాయకులు.... ఈ కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు వీ.ఎల్. నరసింహారెడ్డి ప్రముఖ న్యాయవాది జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో కమ్యూనిస్టు పార్టీ పుట్టిందని ఇప్పటికీ వంద సంవత్సరాలు అడుగు పెట్టిందని వంద సంవత్సరాలు చరిత్ర కేవలం కమ్యూనిస్టు పార్టీ దే అని ఆయన అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో అనేకమంది 4000 పైగా కమ్యూనిస్టు నాయకులు అమరులయ్యారని అలాగే కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో లక్షలాది ఎకరాలు భూ పంపిణీ చేసిన చరిత్ర కేవలం కమ్యూనిస్టులు గాని నిజాం కు వ్యతిరేకంగా పోరాడి బానిస సంకెళ్లకు విముక్తి చేసుకున్నటువంటి కమ్యూనిస్టులని అనేకమంది కమ్యూనిస్టు నాయకులు త్యాగం చేయడం జరిగిందన్నారు. మన కామారెడ్డి ప్రాంతానికి చెందిన పరిహారం రంగాచారని ఆయన అన్నారు కానీ ఇప్పుడు ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ రంగం వైపు చూస్తున్నారని ఆయన అన్నారు. బ్యాంకింగ్ రంగం ఎల్ఐసి విద్యారంగం సింగరేణి విమానరంగం రవాణా రంగం వైద్యరంగం నిరుపేదల ఉపయోగపడు రంగాలన్నీ అంబానీ ఆదాని అప్పజెప్పడం జరుగుతుందని లక్షలాది కోట్ల అప్పులు చేసి భారతదేశాన్ని దోచుకుంటున్నారని నల్లధనాన్ని తీసుకురాక నోట్లు రద్దుతో ప్రజలను మధ్యతరగతి నిరుపేదలను మరి నిరుపేదలుగా కేంద్ర ప్రభుత్వము విధానాలు తీసుకొచ్చిందని రైతులకు గిట్టుబాటు ధర లేక అనేక ఆత్మహత్యల గురవుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు వీఎల్ నరసింహారెడ్డి ప్రముఖ న్యాయవాది మరియు సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి.ఎల్. దశరథ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.బాలరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. దేవయ్య, ఎం.రాజమణి, బత్తుల ఈశ్వర్, ఏం.మల్లేష్ జిల్లా నాయకులు పెద్ద హైదర్ హనుమాన్లు సాయిలు స్వామి జంపయ్య హైదర్ షకిల్ అజ్మత్ అశోక్ రాజిరెడ్డి ఏం లక్ష్మణ్ బీరయ్య ఆర్ లక్ష్మణ్ రాజు పెంటయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా నాయకులు మండల గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవం సందర్భంగా శాలువాతో ఘన సత్కారం

నీలగిరి వార్త ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దొంత రమేష్‌లి

తెలంగాణ ప్రభుత్వ సలహాదారుఢు వేం నరేందర్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు వారి స్వగృహంలో టిపీసీసీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ వారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం వారికి తిరుమల శ్రీవారి పట్టు వస్త్రాలు శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా దొంత రమేష్ మాట్లాడుతూ అప్పుల్లో కూరుకుపోయి తీవ్ర ఆర్థిక లోటు లో ఉన్న రాష్ట్రాన్ని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో పెద్దలు వేం నరేందర్ రెడ్డి గారి సలహాలు సూచనలతో ప్రగతి పథంలో తెలంగాణ ప్రభుత్వం నడుస్తుంది అని వారు చేపట్టిన ఈ పదవికి తగిన న్యాయం చేస్తున్నారని చేపట్టిన ఈ పదవికి వన్నె తీసుకువచ్చారని అన్నారు ఈ సందర్భంగా వారి జన్మదినం పురస్కరించుకొని ఈరోజు వారి స్వగృహంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం ఆనందంగా ఉందన్నారు భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు తెలంగాణ ప్రజలకు సేవ చేసే భాగ్యం ఆ భగవంతుడు కల్పించాలని కోరుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దోమ్మటి వెంకటేశ్వర్లు ఉన్నారు.

పెద్ద గట్టు జాతరకు గుడివద్ద శాశ్వత నిర్మాణాలు చేస్తాము

త్వరలోనే గుట్ట చైర్మన్ నియామకం చేస్తాము

గతంలో హడావుడిగా పనులు చేసి బిఆర్ ఎస్ పార్టీ నాయకులు నిధులు స్వాహా చేశారు

టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

తెలంగాణ లో రెండవ అతిపెద్ద జాతరగా గుర్తింపు పొందిన దురాజ్ పల్లి పెద్దగట్టు జాతరకు ప్రభుత్వ పరంగా అన్నిరకాల ఏర్పాట్లు చేస్తామని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. పెద్ద గట్టు ఆలయానికి చైర్మన్ ను త్వరలోనే నియమిస్తామని చెప్పారు. ఫిబ్రవరి నెల 16 వ తేది నుండి 20 వ వరకు జరిగే లింగమంతుల స్వామి జాతరకు పెద్దసంఖ్యలో వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన పెద్దగుట్ట ఆలయాన్ని సందర్శించి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుట్టపై, పరిసరాలలో జాతర సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, ఎస్పి ఇప్పటికే జాతర జరిగే ఆలయాన్ని సందర్శించారని, పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా తాను గుట్ట అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి 10 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరినట్లు చెప్పారు. ఇప్పటికే జాతరకు చేయవలసిన ఏర్పాట్లపై జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సిఎం రేవంత్ రెడ్డి తో మాడ్లాడినట్లు చెప్పారు. గతంలో బిఆర్ ఎస్ పాలనలో గుట్ట వద్ద జాతర సమయంలో నిధులు మంజూరు చేసి, హడావుడిగా కొన్ని పనులు చేసి బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వ నిధులు స్వాహా చేశారని అన్నారు. గుట్టపైకి వాహనాలు వెళ్లడానికి రోడ్డు నిర్మాణం చేస్తామని చెప్పారు. తాము గుట్ట వద్ద శాశ్వత నిర్మాణాలు చేస్తామని తెలిపారు. గుట్ట పైన భక్తులు రాత్రి పూట నిద్ర చేయడానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేస్తామని చెప్పారు.

దేవాలయం పైన పూజారులు నివాసం వుండెలా రెసిడెన్షియల్ క్వార్టర్ల నిర్మాణం చేస్తామని, భక్తులకు మరుగుదొడ్లు, స్నానపు గదుల నిర్మాణం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్, కౌన్సిలర్ షఫీ వుల్లా, ముదిరెడ్డి రమణారెడ్డి, జ్యోతి కరుణాకర్, గట్టు శ్రీనివాస్, ఫరూక్, రమేష్ నాయుడు, ధర్మా నాయక్, బైరబోయిన శ్రీనివాస్, సైదిరెడ్డి, వల్దాసు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

30న సిపిఐ పార్టీ నలగొండ బహిరంగ సభను విజయవంతం చేయాలి

దేవరకొండ నీలగిరి వార్త


COMMUNIST PARTY OF INDIA | CENTENARY OF STRUGGLES AND SACRIFICES
CPI
CPI
CPI
CPI 100 YEARS OF STRUGGLES

భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి నేటికి 100 సంవత్సరాలలోకి అడుగుపెడుతుందని దేవరకొండ మండల వ్యవసాయ సంఘం అధ్యక్షులు పల్ల రంగారెడ్డి అన్నారు. ఈనెల 30న 100 వసంతాల సంబరాలు ప్రారంభమవుతూ నల్లగొండలో జరిగే బహిరంగ సభ భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయనకు తెలిపారు. రైతులు వ్యవసాయ కూలీలు విద్యార్థి యువజన మహిళ ఉపాధ్యాయ దళిత గిరిజనులు సన్నకారు వ్యాపా రస్తులు ప్రాతినిధ్యం వహిస్తున్న భారత కమ్యూనిస్టు ఎ ా రీ భారతదేశంలోనే అతిపెద్ద వామపక్ష లౌకిక ప్రజాస్వామ్య శక్తులను ఏకం చేయడం కోసం పని చేస్తుందని తెలిపారు. ఈ మహా సభను విజయ వంతం చేయాలని ఆయన తెలిపారు.

బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే కార్యాలయం నందు రామారెడ్డి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు %డ% మాజీ సర్పంచ్ రంగు రవీందర్ ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. మదన్ మోహన్ వారి నిర్ణయాన్ని స్వాగతిస్తూ కాంగ్రెస్ కండువ కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

నూతన దంపతులను ఆశీర్వదించిన టీపీసీసీ ప్రచార కమిటీ కో రాష్ట్ర కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

జిఎంఆర్ అరేనాలో లో జరిగిన మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ మనవరాలు, ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్ కూతురువివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త .మరియు ఐ వి ఎఫ్ జాతీయ అధ్యక్షుడు అశోక్ అగర్వాల్ , గంజి రాజమౌళి గుప్త .

కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని సైలని బాబా కాలనీలో కాంగ్రెస్ కార్యకర్త సోదరుడు గుండెపోటుతో సౌదీలో మృతి చెందడంతో వారి కుటుంబానికి పరామర్శించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్. మృతదేహాన్ని గల్ఫ్ దేశం నుండి అధికారులతో మాట్లాడి స్వదేశానికి తీసుకురావడం జరిగింది ..ఈరోజు మృతదేహం కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన షబ్బీర్ అలీ. మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత ప్రభుత్వం నుండి గల్ఫ్ బాధితులకు కేటాయించిన నిధుల ద్వారా కుటుంబానికి ఆర్థిక సాయం చేసి ఆదుకుంటామన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సహాయ చెక్కు పంపిణీ

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు

ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పాత లింగమూర్తి తల్లి పాత సరస్వతి అరబ్ అరవైవెలు 60 చెక్కును అందచేసిన ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్, అశోక్ రెడ్డి తదతరులు పాల్గొనడం జరిగింది.

బెస్ట్ సింగర్ అవార్డు (2024)అందుకున్న స్వరశ్రీ డాక్టర్ పెట్లు కొండల్ రావు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మాత వాకర్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో బుధవారం త్యాగరాజ గానసభ వాకర్స్ క్లబ్ అనువర్సరీ సెలబ్రేషన్ కార్యక్రమంలో భాగంగా సినీ సంగీత కార్యక్రమం నిర్వయించారు అందులో స్వరశ్రీ డాక్టర్ పెట్లు కొండలరావు రెండు వాయిస్ లలో (మేల్ అండ్ ఫిమేల్) ప్రేక్షకులను అలరించారు ముఖ్యంగా చిటిపట చినుకులు పడుతూఉంటే అనే పాటను క్లబ్ మెంబెర్ ట్రెజరర్ జై హింద్ తో కలిసి పాడిన పాటకు ప్రేక్షకులు చప్పట్లతో హాల్ మారుమ్రోగింది అందులోభాగంగా డాక్టర్ వై.మురళీధరులు జై హింద్ ఆర్. రామలింగేశ్వరావు చీఫ్ గెస్ట్ వై.శ్రీనివాసాచారి చేతులమీదిగా అవార్డును అందుకోవడం జరిగింది ఈ అవార్డు రావడం తో కుటుంభసభులు సన్నిహితులు అభిమానులు సంతోషం వ్యక్తం చేసారు.

సిపిఐ పార్టీ కార్యాలయంలో పార్టీ జెండా ఎగరవేసిన పల్ల నరసింహారెడ్డి

దేవరకొండ నీలగిరి వార్త

సామ్రాజ్యవాద వ్యతిరేక భూస్వామ్య పెట్టుబడిదారు వర్గాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ దని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి పల్ల నరసింహారెడ్డి అన్నారు. సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం దేవరకొండ కామ్రేడ్ పల్లా పర్వత్ రెడ్డి భవన్లో సిపిఐ కార్యాలయంలో పార్టీ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పార్లపల్లి కేశవరెడ్డి, మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి, మండల సహకార దర్శి నూనె రామస్వామి, ఏఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వల్ల ఆంజనేయులు, సిపిఐ పట్టణ కార్యదర్శి జూలూరు వెంకట్ రాములు ,మండల కార్యవర్గ సభ్యులు గంగిడి రామిరెడ్డి ,కిన్నెర యాదయ్య, జక్క మాధవరెడ్డి, పందుల యాదయ్య, నీల వెంకటయ్య, ఎండి మైనుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటుకున్న వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి

నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్

బీహార్ మహిళా అంత్యక్రియలకు సంపత్ సహకారం బతుకుతెరువు కోసం ఊరు కాని ఊరు వచ్చి జీవనం సాగిస్తున్న బీహార్ కు చెందిన జితేందర్ పట్టణంలోని బస్తాల కంపెనీలో వర్కర్ గా పనిచేస్తున్నాడు ఆయన భార్య జయంతి దేవి గురువారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతిచెందినది అంత్యక్రియలకు కూడా డబ్బులు లేక ఏమి చేయాలో తెలియక నిసాయ స్థితిలో ఉన్న బీహార్ వ్యక్తికి పట్టణానికి చెందిన వెన్నం ప్రసాద్ స్పందించి విషయాన్ని స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డికి తెలియపరచడంతో వెంటనే స్పందించిన సంపత్ రెడ్డి పనిచేసే యజమాన్యంతో ఫోన్ ద్వారా మాట్లాడి అంతే క్రియలకు అయ్యే ఖర్చులను యజమాని సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది జితేందర్‌కు ఇద్దరు పిల్లలు ఉన్నారు మానవత దృక్పథంతో జితేందర్ ను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు సహకరించిన అబ్దుల్ సమీద్ మరియు యజమాని నిర్వాహకులకు వైస్ చైర్మన్ సంపత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సంక్రాంతి నాటికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని హామీ

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో డిసెంబర్ 26

అశ్వారావుపేట ఏం అక్కాచెల్లమ్మలు బాగున్నారా... సొంత ఇళ్లున్నాయా మీకు....ఇంతకీ నేనేవరో తెలుసా...? మీ ఇంటి వాచీలో నా బొమ్మ ఉంది గుర్తుపట్టారా...? అంటూ మహిళా కూలీలతో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కాసేపు సరాదాగా ముచ్చటించారు. అశ్వారావుపేట నియోజకవర్గ పర్యటనకు గురువారం వచ్చిన ఆయన అశ్వారావుపేట మండలంలో తన పర్యటనను ముగించుకుని ములకలపల్లి వెళ్తూ మార్గమధ్యలో శనగకాయలు శుభ్రపరుస్తున్న మహిళా కూలీలను చూసి ఆగారు. వారితో పై విధంగా కాసేపు సరాదాగా సంభాషించారు.... చేతికి గాజులు వేయించుకోమని చెప్పి కొంత నగదును అందించారు. అదేవిధంగా కొద్ది దూరం వెళ్ళాక మరొక ప్రాంతంలో ఆగి అక్కడ ఉన్న మహిళలతో మాట్లాడి సంక్రాంతి నాటికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని నచ్చినట్టు కట్టుకోమని హామీ ఇచ్చారు.

మాజీ ఎంపీ మందాడి అంజన్ కుమార్ యాదవ్‌కి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి ఇయ్యాలని డిమాండ్

బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్

శరిలింగంపల్లి నీలగిరి వార్త

చలో హైదరాబాద్ ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ దగ్గర యాదవుల నిరాహార దీక్ష భేరి రామచందర్ యాదవ్ పిలుపు 28 శనివారం నాడు ఉదయం 10 గంటల నుండి నాలుగు గంటల వరకు జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ యాదవ్ హక్కుల తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శెట్టి వంశీ మోహన్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవుల నిరాహార దీక్ష విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్రం నలుమూలల 33 జిల్లాల యాదవ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున వేలాదిగా యాదవులు తరలి వచ్చి యాదవ్ నిరాహార దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ యాదవులకు సముచిత స్థానం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి మందాడి అంజన్ కుమార్ యాదవ్ కి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ గెలవడానికి యాదవులు బీసీలు ఎంతో కృషి చేసిన వారికి నామినేట్ పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఎంతోమంది యాదవులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసినారు. కాంగ్రెస్ పార్టీ లో యాదవులకు బీసీలకు సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేస్తూ దామాషా పద్ధతిన రెండు మంత్రి పదవులు ఇవ్వాల్సి ఉంది.

యాదవులకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానము రాహుల్ గాంధీ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ గట్కరి యాదవులకు మంత్రి మండలి స్థానం కల్పించాలి అంజన్ కుమార్ యాదవ్ కి మంత్రి పదవి వియ్యాలని యాదవులు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి డిమాండ్ చేస్తున్నారు అంజన్ కుమార్ యాదవ్ కి మంత్రి పదవిలో స్థానం ఇవ్వాలి లేదంటే రాబోయే సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి వార్డ్ మెంబర్ కౌన్సిలర్ కార్పొరేటర్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తాం అని డిమాండ్ చేసినారు భేరి రామచందర్ యాదవ్. బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, పాములేటి యాదవ్, మధు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కృష్ణ యాదవ్, మరముని శ్రీనివాస్ యాదవ్, అశోక్ యాదవ్, మరియు యాదవ సంఘం నాయకులు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నారు యాదవులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తరలివచ్చి దీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు యాదవ్ సంఘం నాయకులు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

సోషలిజమే దేశానికి ప్రత్యామ్నాయం...ఈ ఉత్సవాలూ చందు యాదవ్ అధ్యక్షత నిర్వహించారు

సిపిఐ రామకృష్ణ శేర్లింగంపల్లి నియోజకవర్గ కార్యదర్శి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల స్తున్న. వేడుకలు. శేరిలింగంపల్లి మండలం సిపిఐ కార్యాలయంలో శత జయంతి ఉత్సవాల లో పాల్గొని ప్రసంగించారు... ఈ సందర్భంగా సిపిఐ రామకృష్ణ మాట్లాడుతూ భారతదేశం సరిహద్దురేఖల్లో చైనా మరియు నేపాల్ అలాగే శ్రీలంక దేశాలలో కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వాలు ఉన్నాయని ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో కమ్యూనిస్టు ప్రభుత్వాలు కొనసాగుతున్నాయని నేడు భారతదేశంలో ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగిపోయాయని పేదవాడు మరింత పేదవాడుగా ధనికుడు మరింత ధనవంతుడిగా మారుతున్నారని ఈ పరిస్థితిని నివారించి ఈ దేశంలో అందరికీ సమాన హక్కులు సమ సమాజం రావాలంటే సోషలిజమే ప్రత్యామ్నాయమని ఉత్తమమైన పరిష్కార మార్గమని ప్రజల చూపు సోషలిజం వైపు ఉందని కమ్యూనిస్టు పోరాటాల ద్వారా ఈ దేశంలో సోషలిజం సాధనయే ధ్యేయంగా ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా రాజీలేని ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు... దేశ స్వాతంత్ర పోరాటంలో తెలంగాణ సాయుధ పోరాటంలో అనేకమంది కమ్యూనిస్టులు అమరులయ్యారని సిద్ధాంతాలకు కట్టుబడి దేశం కోసం త్యాగాలు చేసిన ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది అని వారి ఆశయాల కోసం అలుపెరగకుండా పోరాడుతామన్నారు... దోపిడీ లేని సమాజం కావాలని పోరాడుతూ ఇల్లు లేని పేదలకు ఇండ్ల కోసం భూమిలేని పేదలకు భూమి కోసం కార్మికుల హక్కుల కోసం రైతు కూలీల సమస్యలపై దళిత, గిరిజన,మైనారిటీ బడుగు బలహీన వర్గాల కోసం ప్రజాస్వామ్యం కోసం ఈ దేశంలో

విప్లవం జయప్రదం కోసం ఎర్ర జెండా నాయకత్వంలో పోరాటాలు అనేకంగా నిర్వహించామని ఎర్ర జెండాలే ఈ దేశానికి ప్రత్యామ్నాయం సోషలిజమే ఈ దేశానికి ప్రత్యామ్నాయమని వంద సంవత్సరాల వేడుకల సందర్భంగా మరింత ఉత్సాహంతో ప్రజా సమస్యలపై పోరాటాల నిర్వహించాలని పిలుపునిచ్చారు... శేర్లింగంపల్లి నియోజకవర్గంలో. వలస వచ్చినా కార్మికులకు ఇంటి స్థలాలకై ఎన్నో పోరాటాలు నిర్వహించి ఎన్నో బస్తీలను నెలకొల్పిన ఘనత సిపిఐ పార్టీకి దక్కింది. శేర్లింగంపల్లి లో ఇప్పటికీ ఇల్లు లేని పేద కార్మికుల పక్షాన నిలబడి సొంతింటి కలకై ప్రతి ఒక్కరికి ఇల్లు దక్కాలని పోరాటాలు నిర్వహిస్తూనే ఉంది ఇప్పటికీ వారందరికీ ఇంటి స్థలాలు ఇప్పించే వరకు పోరాటాలు ఆగవు. రేషన్ కార్డులు విద్యార్థులకు ఉచిత విద్యా స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్. వృద్ధులకు ఉద్యాప పింఛను. ఒంటరి మహిళకు పింఛను. బస్తీలా డెవలప్మెంట్. నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటాం ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా. కే వెంకటస్వామి డిహెచ్పిఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కే చందు యాదవ్. కే కాసి ప్రజానాట్యమండలికి కే సుధాకర్. జెట్టి శ్రీనివాస్. ఎస్ కొండలయ్య. కే శివకుమార్. కె.లక్ష్మి.టి నితీసి ధర్మ తేజ మల్లెల దేవేందర్ యాదవ్. ఎం అశోక్ దాసు.

బచ్ ఫన్ ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హై స్కూల్‌లో ముగిసిన స్పోర్ట్స్ మీట్

ఈనెల 18 నుండి 22 వరకు జరిగిన క్రీడలు

ముగిసిన క్రీడలు ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు

క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందిస్తున్న పాఠశాల

అంబరాన్ని అంటిన క్రీడా సంబరాలు

విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన మేనేజింగ్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని బచ్ ఫన్ ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హైస్కూల్లో ఈ నెల 18 నుండి 22 వరకు నాలుగు రోజులు నర్సరీ నుండి పదవ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు కబడ్డీ,కోకో, హెర్డల్ రేస్ ,కోన్ రేస్,ఇన్ అవుట్ గేమ్, క్యారమ్స్, త్రో బాల్, బాల్ బ్యాలెన్సింగ్, స్కిప్పింగ్, ట్రెజర్

హంట్, క్రాస్ కంట్రీ, లతోపాటు ఇండివిజువల్ ,టీం ఆటలతోపాటు విద్యార్థినీ విద్యార్థుల డాన్స్ లో మార్చ్ పాస్ట్ లతో వైభవంగా వేడుకలను నిర్వహించినట్లు పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ గుద్దేటి జంగయ్య, ప్రిన్సిపల్ బండారు నిచ్చల తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరగతి గది నుండి చిన్నారులకు ఆటల పట్ల మక్కువ కలిగించే విధంగా క్రీడలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆటల వలన విద్యార్థుల్లో శారీరక మానసిక వికాసం జరుగుతుందని క్రీడలలో నిష్ణాతులైన క్రీడాకారులను గుర్తించి నైపుణ్యాలను మెరుగుపరచుకోవ దానికి జిల్లా రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే విధంగా తయారు చేస్తున్నట్లు తెలిపారు. చదువుతోపాటు జాతీయ విద్యా విధానంలో భాగంగా కరకులం, కోకారుకులం ,జీకే, కంప్యూటర్స్, రీజనింగ్ , గ్రామర్, అబాకాస్, వేదిక మాథ్స్, ఐఐటి బోధన జరుగుతుందని తెలిపారు. ఈ క్రీడలను మేనేజింగ్ పార్ట్నర్స్ ప్రారంభించగా విద్యార్థిని విద్యార్థులు అన్ని క్రీడల్లో పాల్గొని ఆడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ గుద్దేటి జంగయ్య, ప్రిన్సిపాల్ బండారు నిచ్చల పార్ట్నర్స్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు

నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్

మండల పరిధిలోని బూరుగడ్డ శ్రీ ఆదిలక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా 11వ రోజు సుప్రభాత సేవ, ఆల్వార్లకు. మంగళ శాసనము. 11వ పాసుర తాత్పర్యం దేవాలయం ప్రాంగణంలో పల్లకి సేవ. తదుపరి తీర్థ ప్రసాద వినియోగం జరిగినది. ఈ కార్యక్రమం చేయించినవారు. అమరబోయిన వేణుగోపాల రావు ధర్మపత్ని ఉమా దంపతులు హుజూర్నగర్ వాస్తవ్యులు, అన్నప్రసాధ వితరణ చేయించినా వారు అంకతి నాగేందర్ ధర్మపత్ని శివ జ్యోతి దంపతులు మరియు అంకతి మధుసూదన్ రావు ధర్మపత్ని కరుణ కుమారి దంపతులు కరక్కాయలగూడెం వాస్తవ్యులు, ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ యరగాని గురవయ్య ధర్మకర్తలుగంధం అంజయ్య. తిపిరిశెట్టి హరీష్ కుమార్. మెరిగా కవిత. వేముల నరసింహారావు, కోలకృష్ణ ప్రసాద్. పెనుబెల్లి హనుమంత

రావు, మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, యరగాని గోపాలం. యరగాని పూర్ణ, యరగాని నరసింహారావు, రాగం లింగయ్య. వెంకటేశ్వర్లు, వీరస్వామి. సైదులు. ముడుంబై లక్ష్మి, అనసూర్యమ్మ, ఉషారాణి. అరుణమ్మ, సక్కుబాయమ్మ, లక్ష్మి, నాగమణి, పుష్ప, పల్లవి, ఎలమంచమ్మ, మరియు ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అరెస్టును ఖండించిన నాగాయపల్లి (టిఆర్ఎస్)శ్రీనివాస్

దమ్మాయిగూడ నీలగిరి వార్త ప్రతినిధి జంగిలి శివకుమార్

తెలంగాణ ఉద్యమ కారుడు, ఉస్మానియా ఉద్యమ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్ చేయడం కేవలం కక్ష పూరిత రాజకీయమేనని ఉద్యమకారుడు బి ఆర్ ఎస్ నేత నాగాయపల్లి శ్రీనివాస్ తీవ్రంగా ఖండిస్తూ, నిత్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వంకు వ్యతిరేకంగా అన్ని విషయాల్లో పోరాటం చేస్తూ ప్రజలతో పాటు దళిత గిరిజన సోదరులకు అండగా ఉంటున్నం దుకు అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేశారని వారు అన్నారు .కాబట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష పూరిత చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం.. వెంటనే ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను వెంటనే విడుదల చేయాలనీ ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని వారు తెలిపారు...

ఘనంగా అయ్యప్ప మండల మహా పడిపూజ

చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి: డిసెంబర్ 26:

చండూరులోని స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం 33 వ మండల మహా పడిపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పడిదాత చిలుకూరి రామ్మూర్తి గురుస్వామి (18వ పడి)లి అన్నదాత గంగిశెట్టి మారయ్య అండ్ సన్స్, పంచామృతం దాత గంట విజయ్ ముదిరాజ్ స్వామి, భజన బృందం దాతలు గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న గౌడ్ స్వామి, అలంకరణ దాత ఎఫ్.ఎస్.సి.ఎస్ చైర్ పర్సన్, కౌన్సిలర్, సన్ షైన్ పాఠశాల యజమాని కోడి వెంకన్న,సుష్మ దంపతులు, స్వాములకు నిత్య అన్నదాత బొబ్బల వెంకటరామ్ రెడ్డి (టామ్ రెడ్డి). ఉదయం గణపతి పూజ, అయ్యప్ప స్వామికి అభిషేకాలు అంగరంగ వైభవంగా చేపట్టారు. పడిదాత చిలుకూరి రామ్మూర్తి తో పాటు పాల్వాయి శ్రవణ్ కుమార్ రెడ్డిని ఇతర దాతలను గురు స్వాములు ఘనంగా సత్కరించారు. పడిపూజ మహోత్సవం తంత్రి గురుస్వామి ప్రదీప్, గురుస్వామి రాపోలు విగ్నేష్ చేత జరిగింది. గోవిందు యాదగిరి గురుస్వామి ఆధ్వర్యంలో ఆలపించిన భక్తి గీతాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఆలయ అర్చకుడు చిరివెళ్లి ప్రవీణ్ శర్మ, హరికిషన్ శర్మ, అజయ్ శర్మ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. గురుస్వామి దోటి వెంకటేశ్ యాదవ్ భక్తులను సమన్వయ పరుస్తూ వ్యాఖ్యానించారు. 18వ పడి జరుపుకుంటున్న స్వాములను భక్తులకు పరిచయం చేశారు. అనంతరం స్వామివారిని కోలహాలంగా నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా తీసుకొచ్చి అన్న నైవేద్యం సమర్పించి, పడి వెలిగించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ పెద్ద ఎత్తున జరిగింది. ఈ కార్యక్రమం లో కరపత్రాల ప్రచురణకర్త కుర్ర రాజు, గురు స్వాములు కట్ట అంజయ్య, పులిపాటి ప్రసన్న, బొమ్మరబోయిన వెంకటేశం, కారింగు రామ్మూర్తి,రాపోలు సత్యనారాయణ, అయితరాజు మల్లేష్, రంగన్ బాయ్ వెంకన్న, పన్నాల లింగయ్య, మంచుకొండ సంజయ్, కోయగూర అనిల్, నల్ల సత్యం, బొడ్డు సతీష్, పర్సనబోయిన రాజీవ్, కేసాని శ్రీధర్ రెడ్డి,మోగుదాల దశరథ, బోడ శ్రీకాంత్, లవ్ కుమార్, కన్నెబోయిన నాగరాజు పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మ గుట్ట జాతర ఉత్సవాలు

కన్నుల పండువగ కళ్యాణం...

గట్టుపల్, నీలగిరి వార్త ప్రతినిధి, డిసెంబర్ 26:

ధనుర్మాసం పురస్కరించుకొని గట్టుప్పల్ మండలం తేరటుపల్లి గ్రామ శివారులోని పెద్దమ్మ గుట్ట పైన కొలువుదీరిన శ్రీ గోదా లక్ష్మీ చెన్నకేశ్వర స్వామి వార్ల 18వ, వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఏకాదశి, స్వాతి నక్షత్రంలో స్వామి అమ్మవార్ల కళ్యాణమహోత్సవం అంగరంగ వైభవంగా భక్తుల కోలాహలంతో వేద పండితులు తెలంగాణ రాష్ట్ర వైదిక బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కోశాధికారి మాడా పాపయ్య శర్మ మాంత్రోచ్చారణతో కన్నుల పండువగ జరిగింది. ముందుగా స్వామి అమ్మవార్లకు పంచామృత అభిషేకాలతో పాటు గణపతి, శివ స్వాహాకార, చెన్నకేశ్వర స్వామి వార్ల హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి కళ్యాణోత్సవాన్ని తిలకించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉత్సవాలకు గ్రామ ప్రజలు విరాళాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ చైర్మన్ కీ"శే" గుర్రం కృష్ణయ్య కుమారులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామ పెద్దలు ఆలయ అర్చకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పోలూరు రాముకు ఘన సత్కారం

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో డిసెంబర్ 26

ఇటీవలే హైదరాబాద్ రవీంద్రభారతి లో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఖమ్మం ప్రాంతానికి చెందిన జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పోలూరు రామును రాష్ట్ర కమిటీ నుండి సారిపల్లి కొండలరావు ఫౌండేషన్ వారి సౌజన్యంతో తెలంగాణ భాష సంస్కృతి శాఖ వారు సహకారంతో పెద్దల సమక్షంలో ఘనంగా సత్కరించడం జరిగింది . తాను జానపద కళాకారుల సంఘానికి చేస్తున్నటువంటి సేవలను గుర్తించి ఈ సత్కారం చేయడం జరిగింది అని పేర్కొన్నారు . ఈ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారులు రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ కె.వి.రమణాచారి , సారేపల్లి ఫౌండేషన్ అధినేత పారిశ్రామిక వ్యక్తి కొండలరావు , తెలంగాణ సాంస్కృతి సారధి చైర్మన్ డాక్టర్ వెన్నెల , సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు శ్రీమతి అలేఖ్య , తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగ శ్రీనివాస్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి లింగయ్య , అదేవిధంగా 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందరూ కార్యక్రమాలు పాల్గొని సత్కరించడం జరిగిందని తెలియపరిచారు .

డైట్‌కు మహార్దశ

- మంత్రి తుమ్మల కృషితో విద్యార్థులకు ఉపయోగం

- 8.62కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు నేడు మంత్రి తుమ్మల శంకుస్థాపన

GOVT DIET KMM

ఖమ్మం నీలగిరి వార్త డిసెంబర్ 26

ఖమ్మం జిల్లా కేంద్రమైన ఖమ్మంలోని డైట్ కళాశాలకు మహార్దశ లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తున్న క్రమంలో ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయికి చేరుతున్నాయి. రాష్ట్రంలోని రెండు కళాశాలలకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హెూదా లభించగా... అందులో ఖమ్మం నగరంలోని డైట్ కళాశాల ఒకటి. ఈ నేపథ్యంలో నిధులు తీసుకొచ్చి వాటిని అభివృద్ధి చేసేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కంకణం కట్టుకున్నారనే చెప్పుకోవచ్చు. జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డిస్ట్రిక్ట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్) ఖమ్మంలో 1990%-%91 సంవత్సరంలో ప్రవేశపెట్టబడింది. దీని ప్రధాన ఉద్దేశం జిల్లా స్థాయిలో విద్యా శిక్షణ కార్యక్రమాలను ప్రోత్సహించటం కోసం నెలకొల్పారు. అప్పుడు టిటిసి కోర్సు ఒక సంవత్సరం గా ఉండేది 150 సీట్లు ఉండేవి. ఈ సంస్థ అప్పటి నుండి ఉపాధ్యాయ శిక్షణకు ప్రాముఖ్యత ఇచ్చి, నాణ్యమైన విద్యావ్యవస్థను స్థాపించేందుకు దోహదపడింది.

1991లో, టేకులపల్లి గ్రామంలో కొత్త భవనాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ భవనాలు, శిక్షణా కార్యక్రమాలను నిర్వహించేందుకు, ఉపాధ్యాయులకు నైపుణ్యాభివృఆద్ధి, విద్యా శిక్షణ, పరిశోధనలు మరియు ఆవిష్కరణలు అందించేందుకు ఉపయోగపడుతున్నాయి. 1990లో డైట్ గా నామకరణం జరిగింది. 2000 సంవత్సరంలో డిప్లమా ఇన్ ఎడ్యుకేషన్ కోర్సు అంటే డి. ఈ. డి కోర్సు మొదలైంది. ఇది రెండు సంవత్సరాల కోర్సు దీనిలో సీట్లు 100 అంటే మొదటి సంవత్సరం 100 రెండో సంవత్సరంలో 100 మంది విద్యార్థి ఉపాధ్యాయులతో 200 మంది విద్యార్థి ఉపాధ్యాయులు ఈ కళాశాల యందు విద్యార్థి ఉపాధ్యాయులుగా శిక్షణ పొందుతూ ఉన్నారు. తరువాత జరిగిన మార్పులలో 2014%-%15 విద్యా సంవత్సరంలో డీఎడ్ కోర్సు డి ఈ ఎల్ ఎడ్ కోర్సుగా మారింది అంటే డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కోర్సుగా రూపొందింది. ఈ కోర్సు నందు కూడా మొదటి సంవత్సరం 100 సీట్లు రెండవ సంవత్సరం 100 సీట్లు ఉన్నాయి. వీటిలో 50 సీట్లు తెలుగు మీడియం 50 సీట్లు ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల కొరకు కేటాయించారు. ఈ కోర్సు అదే విధముగా కొనసాగుతూ ఉన్నది. ఈ భవనాలు విద్యా శిక్షణలో వృత్తి పూర్వ, వృత్యంతర శిక్షణ కార్యక్రమాలను నిర్వహించే ఒక ముఖ్య కేంద్రంగా మారాయి.

కొత్త కోర్సులతో కొంత ఉపాధి

ప్రస్తుతం డైట్‌లో డిఈడీ కోర్సు మాత్రమే నిర్వహిస్తుండగా... ఇక నుంచి సీఈఓతో డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్‌ఎడ్యుకేషన్ (డీపీఎస్ఈ) కోర్సు కూడా రానున్నది. దీని ఆధారంగా అంగన్‌వాడి పిల్లలకు, ఎల్‌కెజీ పిల్లలకు బోధించేందుకు అవసరమైన టీచర్లు సన్నద్ధమవుతుంటారు. వీటితో పాటు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు కూడా ఉపాధ్యాయులకు శిక్షణనివ్వనున్నారు.

కల్పించనున్న సౌకర్యాలివే...

డైట్ కళాశాల సీఈఓగా అభివృద్ధి చెందటంతో అదనపు తరగతి గదులు, లైబ్రరీ రూమ్%-%1, కంప్యూటర్ రూమ్%-%1, సెమినార్ హాల్, ల్యాబ్‌లు %-%2, స్పెషల్ ఎడ్యుకేషన్‌యూనిట్ %-%1, రీసెర్చ్ అండ్ ఎన్నివేషన్ సెంటర్%-%1, ప్రహారీగోడ, ప్రస్తుతం ఉన్న డైట్ కళాశాలకు మరమ్మత్తులు చేపట్టనున్నారు. అదే విధంగా మరుగుదొడ్ల నిర్మాణం, ఉన్న వాటికి మరమ్మత్తులు చేపట్టనున్నారు. మంచినీరు సౌకర్యం, పార్కింగ్ సౌకర్యం, క్యాంటీన్ తదితర సౌకర్యాలు కల్పించనున్నారు.

నేడు మంత్రి తుమ్మల కృషి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు డైట్ కళాశాలకు నిధులు మంజూరయ్యేలా కృషి చేశారు. ఈ క్రమంలోనే 8.62కోట్ల రూపాయల నిధులు మంజూరు కాగా... వివిధ రకాల పనులు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసి సిద్ధం చేయగా.. నేడు ఆ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేయనున్నారు.

రెస్టారెంట్ ను ప్రారంభించిన ఆర్జేసి కృష్ణ

ఖమ్మం నీలగిరి వార్త డిసెంబర్ 26

ఖమ్మం కమాన్ బజార్ లో నూతనం గా ఏర్పాటు చేసిన శ్రీనివాస రెస్టారెంట్ ను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీ గుండాల కృష్ణ గారు గురువారం ప్రారంబించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రెస్టారెంట్ భవిష్యత్ లో ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా ముక్తార్, సత్యనారాయణ, మురళి, బద్రీనాథ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుంది

జనవరి నెల నుండి నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలకు అందుబాటులో వుంటాను

రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

ఏపూరు గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ లో పెద్దసంఖ్యలో చేరిన వివిధ పార్టీ లకు చెందిన నాయకులు

నీలగిరి వార్త, సూర్యాపేట:-

రాబోయే గ్రామ పంచాయతీ, ఎంపిటీసి, జెడ్పిటిసి ఎన్నికలలో సూర్యాపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం నాడు ఆత్మకూరు మండలం ఏపూరు గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు పటేల్ రమేష్ రెడ్డి సమక్షంలో వారి నివాసంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ తాను జనవరి నెల నుండి సూర్యాపేట లో కార్యకర్తలకు పూర్తి సమయం అందుబాటులో వుంటానని తెలిపారు. ఏపూరు గ్రామం నుండి పెద్దసంఖ్యలో నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గత అనేక సంవత్సరాల నుండి ఏపూరులో పార్టీకి సేవ చేస్తున్న వారికి పార్టీ లో పదవులు ఇస్తామని చెప్పారు. గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తామని చెప్పారు. గతంలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఏపూరు గ్రామాన్ని దత్తత తీసుకున్నప్పటికి ఎటువంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. గ్రామంలో రోడ్లు, డ్రెయినేజీ ల నిర్మాణం చేస్తామని , పేదలకు ప్రభుత్వ పథకాలను అందిస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారిలో బిఆర్ఎస్ నాలుగో వార్డ్ మెంబర్ కారింగ లింగయ్య ఆధ్వర్యంలో బెల్లంకొండ రవి, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి, మూడో వార్డ్ మెంబర్ పోకల మదుసూదన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు అవిరే వెంకన్న, బిఆర్ఎస్ నాయకులు కుంట సోమయ్య, దామిడి రాజు, నవిల రమేష్, పరికపెల్లి శ్రీరంగం, ఏసారపు మహేష్, రావుల లింగయ్య తదితరులు ఉన్నారు.

గుంతల మయమైన రోడ్డుకు మరమ్మతులు చేయాలి

CPI(ML) ప్రజాపంథా
మండల కమిటీ
ML MASS LINE

ఎన్ వి రాకేష్ సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ నేత డిమాండ్.

మాస్ లైన్ ఆధ్వర్యంలో మర్రిగూడెం ప్రాంతంలో రాస్తారోకో

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో డిసెంబర్ 26.

ఇల్లందు రూట్లో పాత లింగాల క్రాస్ రోడ్డు నుండి మర్రిగూడెం గ్రామ వరకు ధ్వంసమైన రోడ్డుకు మరమ్మతులు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ వి రాకేష్ ప్రభుత్వాన్ని ఆర్అండ్‌బీ అధికారులను డిమాండ్ చేశారు. కామేపల్లి మండల పరిధిలో ఉన్న ప్రధాన రహదారి రోడ్డుకు మరమ్మతులు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో గుంతల మయమైన మర్రిగూడెం ప్రాంతంలో రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ ఖమ్మం- ఇల్లందు ప్రధాన రహదారి కామేపల్లి మండలంలో ఉన్న పండితపురం నుండి లింగాల మర్రిగూడెం తాళ్ల గూడెం కామేపల్లి క్రాస్ రోడ్డు వరకు రోడ్డు గుంతలమయంగా మారి ప్రయాణం నరకంగా మారుతోందన్నారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునేవారే కరువయ్యారన్నారు. రహదారి గుంతలతో మారడంతో ప్రతి రోజు వందలాదిగా నడిచే బస్సులు లారీలు ఆటోలు మొరాయిస్తూ మెకానిక్‌ల చుట్టూ తిరగాల్సివస్తోందన్నారు. ప్రయాణికులు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు. పాత లింగాల క్రాస్ రోడ్ నుంచి మర్రిగూడెం గ్రామం ఊరు బయట వరకు మొత్తం ధ్వంసమై రాకపోకలకు అంతరాయ కలుగుతున్నా కనీసం తట్టెడు మట్టిపోసి బాగుచేసింది లేదన్నారు. రోడ్డుకు మరమ్మతులు చేయలేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మాస్ లైన్ మండలం నాయకులు చల్ల రాజు స్థానికులు రాయల వెంకన్న రాయల నాగేశ్వరరావు యజ్ఞేష్ మహేష్ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో డిసెంబర్ 26:

దమ్మపేట ఎమ్మార్వో కార్యాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి పొంగులేటి- రికార్డులు పరిశీలించి కార్యాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవల గురించి ఇన్ చార్జి ఎమ్మార్వోని అడిగి తెలుసుకున్న మంత్రి రికార్డులో పొందుపరిచిన వివరాలను చూసి నేరుగా బాధితులకు అందుతున్న సేవల గురించి ఫోన్ ద్వారా తెలుసుకున్న మంత్రి.

అన్నదానానికి విరాళం

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరంలో గురువారం నాడు బాబా వారికి అభిషేకం అర్చన జరిపి స్వర్ణ ఆభరణాలు ధరింపచేసి హారతి పాడారు.

భద్రాచలం వాస్తవ్యులు మోతుకూరి కృష్ణ ఈశ్వరమ్మ దంపతులు కుమారుడు రవికుమార్ 54 వేల రూపాయల విరాళాన్ని శ్రీ సాయి బాబా వారి ఆలయంలో గురువారం జరుగు అన్నదాన కార్యక్రమానికి గాను అధ్యక్షులకు అందించారు. వీరితోపాటు ఉపాధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ కోశాధికారి కుంచాల రమేష్ పాల్గొన్నారు. విరాళం అందించిన దాతలను శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటు అందజేశారు. మధ్యాహ్నం అన్నదానంలో అయ్యప్ప స్వాములు భక్తులు ఒక వెయ్యి రెండు వందల మంది బాబా వారి అన్నప్రసాదం స్వీకరించారు. అలాగే భద్రాచలం సరోజినీ వృద్ధ ఆశ్రమంలోని వృద్ధులకు 120 మందికి భోజనం కూడా అందజేశారు. గురువారం నిత్య హారతులతో పాటు సాయంత్రం పల్లకి సేవ ప్రసాద వినియోగం జరిగినది ఈ కార్యక్రమంలో మిగతా ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యల పట్ల వెంటనే స్పందించాలి: తమ్మినేని వీరభద్రం

ఆశా వర్కర్ల బస్సు జాతకు ఖమ్మంలో తమ్మినేని సంఘీభావం

ఖమ్మం నీలి గిరి వార్త బ్యూరో డిసెంబర్ 26

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం నిర్ణయిస్తారని ఇతర సౌకర్య కల్పిస్తామని ఎన్నికల ముందు హామీ ఇవ్వడం జరిగింది హామీను అమలు చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాతాన్ని నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగా ఈరోజు ఖమ్మం నగరానికి బస్సు జాత చేరుకోవడం జరిగింది ఈ బస్సు జాతకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సంఘీభావాన్ని ప్రకటించి మద్దతుగా పాల్గొనడం జరిగింది. పెవిలియన్ గ్రౌండ్ నుంచి ప్రదర్శనగా మంచి కంటి భవనంకి చేరుకొని అక్కడ సభను నిర్వహించడం జరిగింది. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని బిఆర్ఎస్ కంటే మా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందని, ఆశాలకు వేతనాలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చింది. ఆశాల ఓట్లతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కానీ ఆశాల సమస్యలు మాత్రం నేటికీ పరిష్కారం చేయలేదు. ఈ కాలంలో ఆశాలకు ఫిక్సిడ్ వేతనం రూ.18,000/-లు నిర్ణయం చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆరోగ్య శాఖా మంత్రి గారికి, రాష్ట్ర ఉన్నతాధికారులకు మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలకు, మంత్రులకు ఆశాలు అనేకసార్లు వినతిపత్రాల ద్వారా విజ్ఞప్తులు చేశారు. ఇప్పటికీ నిరంతరం నిరసనలు, పోరాటాలు నిర్వహిస్తున్నారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం చలనం లేనట్లు వ్యవహరిస్తున్నది. ఈ పరిస్థితిలో ఆశాల సమస్యల పరిష్కారం కోసం 2024 డిసెంబర్ 15-31 వరకు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త బస్ జాతా నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. ఈ బస్సు జాతకు సిపిఎం పార్టీ పూర్తి మద్దతును తెలియజేస్తుందని సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి సమస్యల్ని తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు

ఆశాల హక్కులను కాలరాస్తున్న బిజెపి పాలడుగు భాస్కర్

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, యాత్ర రథసారథి ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి.జయలక్ష్మి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా స్కీం వర్కర్ల సమస్యల పైన సిఐటియు అనేక పోరాటాలు నిర్వహించింది. ఫలితంగా 2013లో జరిగిన 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్

సమావేశం స్కీం వర్కర్లలో భాగమైన ఆశాలను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం, పిఎఫ్, ఎఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని ఎన్హెచ్ఎం స్కీంను ప్రైవేటీకరణ చేయకూడదని తీర్మానం చేసింది. ఆ తర్వాత 2014లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. 10 సంవత్సరాలు దాటింది. కానీ 45వ ఐఎల్సి సిఫారసులు మాత్రం అమలు చేయలేదు. దీనివల్ల తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఆశాలు నష్టపోతున్నారు. కరోనా కాలంలో ఆశాల శ్రమను గుర్తించి డబ్ల్యుహెచ్ఎ గ్లోబల్ లీడర్స్ అని ఆశాలకు అవార్డును ప్రకటించింది. కానీ మన కేంద్ర ప్రభుత్వం నేటికీ ఆశాల శ్రమను గుర్తించడానికి సిద్ధపడట్లేదు. పైగా ఎనౌచ్యాం స్కీంకు బడ్జెట్ను తగ్గిస్తున్నది. 19 సంవత్సరాల నుండి పని చేస్తున్న ఆశాలకు అత్యంత దుర్మార్గంగా కేవలం రూ.3,000/- లు మాత్రమే పారితోషికాలు చెల్లిస్తున్నది. పారితోషికాల పద్ధతిని రద్దు చేసి పెరిగిన ధరలకనుగుణంగా ఆశాలకు కనీస వేతనం నిర్ణయించాల్సిన కేంద్ర ప్రభుత్వం ఇది నా బాధ్యత కాదని బాధ్యతారహితంగా వ్యవరిస్తున్నది. ఇప్పుడు 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ను తెచ్చింది. సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు లేకుండా చేసి కార్మిక హక్కులను మొత్తం కాలరాయాలని నిర్ణయం చేసిందను వారు విమర్శించారు. ఎన్హెచ్ఎమ్ స్కీంలో భాగంగా గత 19 సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఆశా వర్కర్లు పని చేస్తున్నారు. వీరంతా మహిళలు బడుగు, బలహీనవర్గాలకు చెందినవారు. రాత్రనక, పగలనకా నిరంతరం ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారు. కానీ ప్రభుత్వం ఆశాలకు చెల్లించేది పనిని బట్టి పారితోషికం మాత్రమే. ప్రతిరోజు ఉదయం నుండి రాత్రివరకు పనిలో ఉండాలని లేకపోతే పారితోషికాలు తగ్గించి రాస్తామని ఆశాలను అధికారులు బెదిరిస్తున్నారు. డెలివరీల సందర్భంగానైతే 2, 3 రోజులు కుటుంబాన్ని వదిలి హాస్పిటల్ వద్ద ఆశాలు పడిగాపులు కాస్తున్నారు. ఈ సమయంలో ప్రభుత్వం ఆశాలకు కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదు. ప్రతీ దాంట్లో 4, 5 కేసులుండాలని టార్గెట్స్ పెట్టి ఆశాలను ప్రభుత్వం టార్చర్ చేస్తున్నది. అశాస్త్రీయమైన పద్ధతిలో టిబి స్పూటమ్ డబ్బాలను ఆశాలతో మోపిస్తున్నారు. ఇంత చాకిరీ చేసినా నేటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆశాలు అడుగుతున్న రూ.18,000/-ల ఫిక్సిడ్ వేతనాన్ని మాత్రం నిర్ణయం చేయలేదు. కేవలం రూ. 9,900/-లు పనిని బట్టి పారితోషికాలు మాత్రమే చెల్లిస్తున్నారు. అనేక సందర్భాలలో ఈ డబ్బులు కూడా అందరికీ సమానంగా రావడం లేదను వారు పేర్కొన్నారు. ఆశా వర్కర్ల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ స్పందించకపోతే రానున్న అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని హైదరాబాదులో అసెంబ్లీని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు యాత్రకు మద్దతు ప్రకటిస్తూ పాల్గొనడం జరిగింది. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్ సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్, కళ్యాణ వెంకటేశ్వరరావు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జె.మంగమ్మ, కార్యదర్శి బి.అమల, శ్రామిక మహిళా జిల్లా నాయకురాలు పి.రమ్య, సిఐటియు జిల్లా నాయకులు వై విక్రమ్ తిరుమల చారి, సిహెచ్ విటల్, పెరుమాళ్ల పల్లి మోహన్ రావు, జిల్లా ఉపేందర్, మూదాం శ్రీను, శీలం నరసింహారావు, చంద్రశేఖరు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రమణ, కమల, రాణి, రాధ, విజయ తదితరులు పాల్గొన్నారు.